సుబ్రహ్మణ్యేశ్వర, విష్ణుభట్ల

కుశలవనాటకము

ఏలూరు, 1919

Record no. 567

Subrahmaṇyēśvara, Viṣṇubhaṭla

Kuśalavanāṭakamu

Ēlūru, 1919

Record no. 567

Bibliographic Record Target

సుబ్రహ్మణ్యేశ్వర, విష్ణుభట్ల.

కుశలవనాటకము / విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వర విరచితము.- ఏలూరు : రామా ముద్రాక్షరశాల, 1919.

70 p. ;19 cm.

Record no. 567

Subrahmaṇyēśvara, Viṣṇubhaṭla.

Kuśalavanāṭakamu / Viṣṇubhaṭla Subrahmaṇyēśvara viracitamu.- Ēlūru : Rāmā Mudrākṣaraśāla, 1919.

70 p. ;19 cm.

Record no. 567

శ్రీరస్తు:

కుశలవనాటకము.

విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వర విరచితము.

పబ్లిషర్సు:-

రామా అండ్ కో.,

ఏలూరు, కృష్ణాజిల్లా.

యోగ్యుం దివ్యం

అకేడు పరాభవా

రామా ముద్రాక్షరశాల, ఏలూరు.

1919.

కాపీరైట్] [వెల 0-[illegible]-0

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు.			ప్రవేశము.	
రాముఁడు	...	...	1—3—5—6	అంకము.
లక్ష్మణుఁడు	...	...	1—2—3—6	,,
భరతుఁడు	...	...	1—3—5—6	,,
శత్రుఘ్నుఁడు	...	...	1—3—6	,,
వాల్మీకి	...	...	2—6	,,
వసిష్ఠుఁడు	...	...	3—5—6	,,
విశ్వామిత్రుఁడు	...	...	3	,,
నారదుఁడు	...	...	3	,,
సుమతి	(ఒకమునితనయుఁడు)		4—6	,,
అమరకుఁడు	...	...	5	,,
	...	...	4—6	,,
	...	...	6	,,
	...	...	2—4—6	,,

ప్రదర్శకుల కొకవిజ్ఞాపన.

ప్రథమాంకమునందు మొట్టమొదట చాకిత చాకలుల ప్రవేశము ద్వితీయాంకమునందు గంగనతిక్రమించునపుడు పడవవాండ్ర ప్రవేశము మూఁడవయంకము తుద వాల్మీకిపాఠశాలయు నందుఁ గుశలవుల ప్రవేశముఁ జూపవలయును. ఏదో యొక గుఱ్ఱము వచ్చినదనియు దానిని బట్టుకొందమనియుఁ జెప్పి మొక్కబడి బాలుని లవుఁడు తీసికొనిపోవునట్లు చేయవలయును. పిదప నాలవయంకము ప్రారంభింపవలయును. ఆఱవయంకము చివరఁ గుశలవులకుఁ బట్టాభిషేకముఁ జూపవలెను.



శ్రీరస్తు.

కుశలవ నాటకము

:o:

(నాంది)

చ. పరహితధుర్యులన్ గుశలవప్రతిమాన మనీషులన్ యశ
స్కరులలఁబరేంగితజ్ఞుల నసాధ్యతపఃప్రతిభానుభావులన్
గురువులఁ బండితోత్తములఁ గోవిదమాన్యుల రామనామత
త్పరులఁ బరాత్పరాభుల నపారుల ధీరుల సన్నుతించెదన్

సూత్రి—మారిషా ! ఇటు రమ్ము.

మారి—(ప్రవేశించి) ఏమిసెలవు ?

సూత్రి—నిన్నటి సభ్యులప్రశ్నమును నీవు వింటివా.

మారి—వినకేమి? పరాపవాదమునకై యాత్మనేనిఁ బరిత్యజింపఁదగు నౌాగ్యుఁ డెవ్వఁడని యేకదా?

సూత్రి—అవును. అట్టి యనఘాత్ముఁ డెవ్వఁడై యుండునో.

మారి—(స్మృతి నభినయించి) ఇఁక నెవ్వరు? మన శ్రీరాముఁడే. అతఁడు పరాపవాదకై భార్యను త్యజించెఁగదా ?

సూత్రి—ఆత్మను త్యజింపలేదు గదా.

మారి—“అర్ధాం ... యను శ్రుతి చొప్పున భార్యా పరిత్యాగ మాత్మపరిత్యాగమే?

సూత్రి— ... బాగు. చక్కఁగా సమర్థించితివి. అట్లయిన నీ సాం ... డు మ ... ను ప్రదర్శించిన నిన్నటి ప్రశ్నమునకు నుత్తరమిచ్చిన వార ...

మారి— ... ర్త యెవ్వరు

సూత్రి— ...

శా. బ్ర ... న నాసికక్షి ... నిగమవ్యాఖ్యానసంక్లీప్తి నా
బ్రహ్మ ... దను విష్ణుభట్లకుల విద్వద్వ్యజ్ఞ నారాయణ

కుశలవనాటకము.

బ్రహ్మజ్ఞానికి రాజయాంబకును గారాబంపుఁ బుత్త్రుండు ను
బ్రహ్మేశ్వర నామధేయుఁడొగినీగ్రంథంబు నిర్మించెఁదాన్.

రి—రాముఁడంతప్రాజ్ఞుండుగదా! నిరాపనిందకై భార్యనెట్లు పరిత్యజించెనో?

ాత్రి—తే. గీ. కాలవశమునఁ బ్రాజ్ఞుండు కలఁగి యజ్ఞుఁ
డగును యజ్ఞుండు ప్రాజ్ఞుండు నగును దాన
లేకయుండిన వహ్నిని దాఁకి శుద్ధ
మైన బంగారమునకిది యర్హమగునె.

ఇంతికు నయ్యనఘుఁడామె పరిశుద్ధయని యెఱిఁగియే లోకారాధనమ్మునకయి యట్లొనరించియుండును.

(తెఱలో) మేలు మేలు. కుశీలవా? నీయూహ కడుఁ జక్కఁగనే యున్నది. యభిప్రాయ మదియే.

రి—(వినుట నభినయించి) ముందుగనే కుశలవుల పేరు వినవచ్చుచున్నది. ప్రథమ పాత్రములే యవియా యేమి?

ాత్రి—(నవ్వి) నీకు నానాఁటికిఁ బాండిత్యము వృద్ధియగుచున్నదే. ఇందుఁ గుశలవ ప్రశంస యేమియున్నది? కుశీలవాయని శ్రీరామభూమికను ధరించిన మాయన్న గారు నన్నుఁ గూర్చి సంబోధించెను, కుశలవప్రశంస నాలవయంకము దనుక నిందు రాదు. మన మనంతర కరణీయమ్మునకుఁ ద్వరపడుదము. (నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

కుశలవనాటకము.

ప్రథమాంకము.

సభాభవనము.

(రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు ప్రవేశించుచున్నారు.)

రాము—తమ్ములారా!

తే-గీ. యశము వీడి పక్వాన్నంబు లారగించి
హంసతూలిక తల్పంబు నందుఁ బండి
యుంటకంటె యశము గల్గి యింటనింట
మధుకరంబుకై తిరుగుచు మనుట మేలు.

లక్ష్మ—సత్యము. అట్లుకాదనువారెవ్వరు? అనిసంబాధ మేమి?

రాము—సోదరులారా!

చ. ఇనకులదుగ్ధవార్ధినుదయించి కకుత్స్థభగీరథాది భూ
పనుతచరిత్రముల్ వినియుఁ బఙ్క్తిరథాత్మజులయ్యు దుర్యశం
బును గనినార మేరికిఁగన మోము. కఁ జెల్లదు సాటివారిలో
మనతల లిట్లువంచుకొని మానము లేక మనంగనయ్యెఁగా.

లక్ష్మ—అట్లు తలవంచుకొనుటకు మనమేమి యకార్యకరణం బొనరించితిమి?

రాము—ఇంతకన్న వేరే కావలయునా?

లక్ష్మ—దేనికన్న.

రాము—తమ్ముడా! లక్ష్మణా!

ఉ. జనకజ సాధ్వియందు సురసంఘము లాడఁగ దుష్టరావణున్
దునిమినకారణంబున నుతుల్ సలుపం గని దివ్యకంబుకై
యనిమదినెంచఁగా జనకుఁడర్మిలివచ్చి కుమార యేలుమీ
వనితలు సాధ్వి సాధ్వి యనిపల్కఁగ నమ్మితిఁగాదె తమ్ముడా.

లక్ష్మ — నమ్మితిరి. అందుఁ దప్పేమియున్నది ?

రాము — పరదారాపహరణ పరాయణుండు రావణుండు లంకలోనొక్క యేఁడుంచిన సీతను శంకలేక మనయేలిక యేలుకొనుచున్నాఁడు — (అర్థోక్తిలో)

లక్ష్మ — (కోపముతో)

చ. ఎవఁడవురా దురాత్మ సతి నీగతిఁ గూఁతలు గూసినావిసీ
జవమునఁ గుత్తుకంట నతిసాహసవృత్తినిఁ గోతుఁ బూజ్యుఁడీ
రవికులుఁ డడ్డమై నను మరల్చిన నీయసిధ్యైనఁ జంపకుం
డవిడుచునే దయన్ గొనునె న్యాయముదప్పినఁ బాపినుండునే.

శత్రు — (కోపముతో)

మ. అవనీజాతను దుర్మదాంధుఁడయి యేయజ్ఞుఁడు వాక్రుచ్చె నా
యవినీతున్ బరిమార్తుఁ గ్రోధశిఖి సప్తాంభోధులింకింతు వా
గ్ధవుశీర్షంబును బట్టి తెత్తుఁ గనకగాత్రంబు నుగ్రంబుగా
నవలన్ ద్రోతు సమస్తలోకముల సంహారంబు గావించెదన్.

భర — (కోపముతో) ఓరోరి దుర్మార్గులారా! యుక్తాయుక్త విచారశూన్యులారా పూతచారిత్రవిఖ్యాతయు లోకంబులకెల్ల మాతయు విశేషించి మాయగ్రజునకర్ధాంగియైన సీతామహాదేవిని సామాన్యవనితగాఁ దలంచి నోటికివచ్చినట్లు వాగితిరా! మీకుఁ గాలంబాసన్నంబైయున్నది కాఁబోలు? 'వినాశకాలే విపరీతబుద్ధి' యను సూక్తి సత్యమగునా ?

లక్ష్మ —

మ. జనకక్ష్మాధవపుత్రి వేయుగతి నేచండాలుఁ డేదుష్టుఁ డా
డెనో యాదుర్మతి మత్కృపాణమున ఖండింతున్ బృహద్భానుజ్వా
లనికాయంబున వ్రేల్చెదన్ జలధిఁద్రెళ్ళన్ ముంచెదన్ లేనిచో
జనితక్రోధ కృశానుకీలలెటులన్ శాంతించు సౌమిత్రికిన్.

రాము — తమ్ములారా! ఈయకాల నిర్నిమిత్తాగ్రహం బేటికి? నేను జెప్పు వాక్యంబును సమాహిత చిత్తులరై యాలకింపుఁడు.

భర — ఏమి చెప్పనుంటిరో యదియంతయు సెలవిండు.

రాము — అని పలువురు పలుతెఱంగుల మనపాలి లాడుకొనుచున్నారు కావున నెటులైన సీతను బరిత్యజించి సుకృతార్జిత యశశ్చంద్రికను గాపాడుకొనవలయును.

ఉ. జానకిఁ బాయకుండిన యశంబు దొలంగు యశంబుపోవ నీ
ప్రాణములేల కావున రయంబున నీవగపేది కాంతనున్
గానను డించి మీయనుజ గౌరవము న్నిలుపుమయ్య నా
మానము నీదునమ్మ వినుమా ప్రియసోదర కైకనందనా.

భర-మ. గిరులన్ లీలఁగ బంతులాడెదను వేఁగీలిన్ ప్రవేశించెదన్
శరధిన్ బుక్కిటఁబట్టెదన్ రయమునన్ శార్దూలమున్ దత్తునం
బరమున్ జేతులఁద్రోసెద న్గరము యుష్మచ్ఛాసనంబైన సో
దర! మాయమ్మను డింపఁజాల వని నీతమ్ముండ నేఁగానొకో.

మీకుఁ దమ్ముఁడనయ్యు దురితకృత్యంబునకుఁ బాల్పడుదునా? అది యటుండ నిండు. అవధరింపుఁడు,

చ. జనకజ మిమ్ము లక్ష్మణు విచారము మాని యరణ్యసీమకున్
బనిచి కైకకున్ సుతుఁడు పాతకుఁడీభరతుండటంచుఁ బొం
దినపడి చాలదే మరల దేవిని నీమిషఁ గానకొంటిగాఁ
గొని దనెనన్న యీకొలను గూడను నామెడ కేలకట్టఁగన్.

రాము — (తనలో) ఈభరతుఁడు వదినెగారియందలి ప్రేమచేత నా వచనంబు నతిక్రమించుచున్నాఁడు. ఈకార్యంబునందు శత్రుఘ్నుని నియోగించెదనుగాక. అతఁడేరీతి నుత్తరంబొసంగునో (ప్రకాశముగా) అనుజా! శత్రుఘ్నా! బలవంతుఁడవయ్యు మున్నెన్నఁడు గురువుల యాజ్ఞను మీఱినవాఁడవుకావు. పురుషున కపయశంబు తగదని తెలియనివాఁడవుకావు. నీకు విశేషించి చెప్పవలసినపనిలేదు. పుడమిపట్టిం గొని నట్టయడవులలోఁ బెట్టిరమ్ము. గురు[illegible] నిర్వహణభారవహుండవు కమ్ము. రయమ్మున లెమ్ము. పొమ్ము.

శత్రు — అగ్రజా! ఎప్పటికిఁ దమశాసనంబును దప్పువారము కాముకాని మా ప్రార్థన గూడ నొక్కింత దయాంతరంగులరై యాలకింపుఁడు. తప్పు మన్నింపుఁడు.

చ. అడవుల కీరు పోవుతరి నారసి నన్నొని పొండటంచు మి
మ్మడుగఁగ నీడు మాఁడు వలదంచు హితంబు వచించియుంటికే
నడతికొ యావడంటుకని భావమునన్ దయఁబూనకొంటిగా
నడవిని డింపఁజెల్లదని యాత్మను నైన నెఱుంగకుంటిరే ?

అట్టి శత్రుసింగిను నెవ్వరో నీచులాడిన పలుకుల కింత యాలంక యేల? క్షమింపుఁడు. కోపమును శమింపఁజేయుఁడు.

రాము—(తనలో)చిన్నవాఁడైనను శత్రుఘ్నుఁడు నాయాజ్ఞనుమీఱనట్లు మీఱుచున్నాఁడు. ప్రళయకాలభైరవునింబోలె విశేష రోషభీషణంబైన లక్ష్మణు మత్తవారణంబు మదాజ్ఞాంకుశంబువలన శాంతినొంది యుకార్యంబు నెరవేర్పవలయును. (ప్రకాశముగా) తమ్ముఁడా! లక్ష్మణా! మాయడుగులను గొలిచి యడవులయందుఁ బడరానియిడుమలఁ బడలితివి. నాకనుసన్న కర్జంబున కెన్నఁడైనను గడంగుదువు; నాయభ్యుదయంబే నీయభ్యుదయంబని సంతసింతువు. అట్టినీవే నాహితంబును జూడనిచో నింక దిక్కెవ్వరు? కాన జానకియందలి ప్రేమవీడి క్రూరహర్యక్షు గోధత్సుతరక్షు ప్రముఖసత్త్వశరణ్యంబైన యరణ్యంబున డించి రమ్ము.

లక్ష్మ—

మ. ధరణీజాతను సీతఁ బూతచరితన్ దంతావళవ్యాఘ్రకే
సరిభల్లూక యుతాటవిన్విడిచి కౌసల్యాంబవక్త్రంబు నే
కరణిన్ జూచెదఁ జూచి యాకెసువాక్యం బెట్లుభాషింతు ని
ద్ధరమీ సోదరులట్టి దుష్టజనులే తామెన్ని నట్లారయన్.

అగ్రజన్మా! రఘుకులవంశాభరణా!

వ. పరులకు మంచిచెడ్డలను బల్కఁగజాలిన యట్టిమీకు నే
కరణినిఁ జెప్పఁజాలుదును గాని స్వకార్యమునందు మేలు దె
ప్పరముల గోచరంబగుట ప్రాజ్ఞులకైనను దుర్లభంబు భా
స్కరకులదీప! కాన ననుజన్ముఁడు చెప్పెడు తప్పు సైఁపుఁడీ.

ఉ. ఏయమకై యరణ్యముల నెల్లనుగ్రిమ్మరి డస్సినారమో
యేయమకై సముద్రమున కెంతయు సేతువుఁ గట్టినారమో
యేయమకై దశాస్యుని సుతేష్టులతోడ వధించినారమో
యాయమనే వనంబులకు నంపఁ బ్రశుద్ధిగఁ గూడ దగ్రజా.

ఎవ్వరో విచారదూరులై పౌరు లూరక దూఱుచున్నారని వారువ్వ నేల? తొంటివలదంబును మఱచితిరి కాబోలు? సెలవైనచో మీసేవకుఁడే జ్ఞప్తికిందెచ్చెడి

రాము—ఏదిరో చెప్పుము.

లక్ష్మ—

మ. దనుజాధీశపురంబునందు నొకయబ్దంబుంట దోషంబు చెం
దినదే మోయని శంకనొందగను ధాత్రీజాత యాభీల వ

హ్నినిజోత్తరఁగ్రశామఁడీ యమపురంధ్రిశ్రేష్ఠరా లాత్మలో
ననుమానింపకుఁడంచు మీకోసఁగె దైత్యామర్త్యు లీక్షింపఁగన్

భర—అగ్రజాతా! సకల సద్గుణోపేతా!

ఉ. పామరుఁడాడినట్టి నుడిఁబాయక నమ్మి సతీమతల్లినిన్
భూమిజ దుర్గమోగ్ర వన భూమికి బంపఁగఁ జెల్లునయ్య మీ
కేమివచింపగా వలయు నించుకశాంతి వహించిచూచినన్
మీమది కేయెఱుంగనగు మేలెదో కీడెదో రామభూవరా

రాము—అనుజా! భరతా! ఇంతమాత్రము గ్రహింపలేక పెడదారిని బోవుచుంటివి.

వినుము,

ఉ. హీనునినుండివచ్చెఁగద యీవినరాని నిరాపనింద యం
చీనుడి లెక్కపెట్టఁ జనదింతయు నెంచనఁబోకు ప్రాజ్ఞ యెం
తేనియుఁ జెడ్డయున్న నిది యిట్లనిపల్కరు లేనికత్తులే
కేనియునుంతు రీసడులు హీనులనుండియె వచ్చునేరికిన్.

పామరులమాట పాటించి చిత్తంబునఁ దత్తరపడుట యుత్తమంబుగాదని వచింపకుఁడు. ఏలయనఁ దిట్టురట్టుల కోడిగట్టిన కట్టిఁడి గిట్టిపవెనుక నందకూపాది ఘోరనారకంబుల నొందును. యశంబులేని మనుజుఁడు బ్రతికియుఁ జచ్చినవాఁడే. యశంబు గన్నవాఁడో చచ్చియు బ్రతికినవాఁడే. నానాలోకవిశ్రాంత సముజ్జ్వలయశంబైన భాస్కరవంశంబున నుదయించి యపకీర్తిమంబున కాశ్రయమిచ్చుట మనకుఁ బాడిగాదు. లోకాపవాదంబునకు జంకి జీవంబులయిన జీవజీవంబులైనయిమ్మహనైన నగ్నిసాక్షిగాఁ బరిణయంబును జేసికొనిన సీతనయిన విడుచుటకు నియ్యకొంటిని. మీవిచారమును మాని మాఱుచెప్పకుఁడు.

శత్రు—అర్కవంశదీపా! అమితప్రతాపా!

సీ. నుతవియోగంబున మృతిఁగన్న మామకున్ గతులుగల్పించెనే గరిమమున్న
తనసతీభావంబు గనిపింపఁగనదగ్నిఁ జొచ్చియు వెలసెనే సచ్చరిత్ర
పతిఁబాసి శయ్యాన్నపానంబులను రోసి కాలంబుగడపెనే కలుషదూర
జనకమహారాజు తనయకాదామని యనిపించుకొనియెనే యార్యవినుత

తే. గీ. యాయబల సీత నిందఁజాలాలి రత్న
గర్భజాతవయోనిజఁ గరుణమాని

కానకఁ బంకిఁ దగ్ధమన్న ఘనులు మీకుఁ
దెలియని తగవు లెందైనఁ గలవె యనఘ.

రాము—అనుజులారా!

ఉ. కాంతనె పాపవిత్తములు గాఁదలపోయుచుఁ గంతమందు న
శాంతము గట్టుకొన్న జనసన్నిధి మీర లుపన్యసింపఁగా
నెంతురుగాక నిందఁ దలఁగొత్తఁగఁజాలక పత్నివాంఛ యా
వంతయులేని వీనికడనా యిటు మీర లుపన్యసించుటల్.

చాలుఁజాలు. మీవచోరచన చాతురీధురీణత్వము పరిచరమయ్యె. వృథాకంత శోభ మేల చేసికొనియెదరు? అపకీర్తిత్యాగముకన్న బంధుత్యాగము కష్టముగాఁ దోఁచెనా? లక్ష్మణా! నేఁటితో నన్నమాటఁ దప్పెదవా?

లక్ష్మ—(తనలో) ఓహో! ఈయనకుఁ గోపమంతకంత కతిశయిల్లుచున్నది. ఎన్ని విధంబులఁ జెప్పినను మావాక్యంబులను జెడచెవిని బెట్టుచుండె. పదుగురికిఁ దగవు చెప్పనిపుణ్యుండు తెగువఁబూనిన దగదని యెవ్వరు నొక్కి వక్కాణింపఁగలరు? సంవర్తసమయ ప్రచండదండధరుని భంగి ననుకరింపుచున్న యిమ్మార్తాండ కులమండనుఁ నండఁజేరుదమన్న హృత్పుండరీకంబు గడగడవడంకెడు. ఏమిచెప్పటకు నాలుక తడబడుచున్నది. హావిధీ!

ఉ. పట్టపుదేవి యా తతిని బాపపుఁజిత్తము చేతఁ గానలన్
గుట్టలఁ బట్టఁజేసితివి క్రూరనిశాచరుచేత నెన్నియో
చెట్టలనొందఁజూచితి విసీ యది చాలక యా తలంచి లీ
పట్టున నా పెకున్మరల బాధను బెట్టఁగ నోరి దుర్మతీ.

నీకు మేమేమియపకృతి నొనరించితిమని మాకొంపకు నవస్థలు ఘటింపుచుంటివి? (యోజించి) ఒనరింపకేమి? నీమనుమఁడగు రావణుని జంపితిమిగదా? (కోపముతో)

చ. మనుమనిఁ జంపినారనుచు మాపయిఁ గోపముఁ బూనిమాకుఁ గీ
డొనరుపఁజేతఁగాక త్రపనొంది యుపాయము వేఱులేక స
జ్జనసుతసీతకు న్నయిపఁజాలని నిందను గూర్చినావుగా
మనుమనిగాదు నిన్నె దునుమాడగ వచ్చెదఁ గాచుకొమ్మికన్.

వేల్పుల పెద్దయని పేరుపెట్టుకొని యిట్టి వక్రకార్యంబు లాచరించుచుంటివా? నీయంతం బిప్పుడే నాచేతిలో నున్నది.

చ. తలపొగ కెక్క నీకుఁ దొలిదైవము నేనని శూలి గాంచి దం
తలనొకదానిఁ ద్రుంపి పెనుతప్పనకుం దగు శాస్తిచేసెఁగా
నిలిపుల లెస్స వారితునకు నీనలుచేతుల తీఁటఁదీర్పఁగాఁ
దలఁపఁడు లక్ష్మణుండిపుడె తక్కువ తీర్చెదుదీర్చెదున్ జుమీ.

(ముందునకు నడుచుచున్నాఁడు.)

రాము—(వారించి) సౌమిత్రీ! తొందర నొందకుము. సృష్టికర్తయైన బ్రహ్మమీఁద నీకీ కినుకయేల?

చ. కొలఁగనినట్టి మీపదిదెసఁ గొంకక చంపుము చేతఁగానిచోఁ
గొలఁగల కోమలిన్విడక గూడిన రాముని వీనిఁ జంపి నీ
కులమునకున్ యశంబు నొనగూర్పుమ యీరుయి తెన్న లేదుడున్
దలఁపఁగనేలకో మఱొకదారినిఁ బాపము నాక తమ్ముఁడా.

తమ్ములారా! మొగమోటములేక నేను జెప్ప నాకడపారిమాట వినుఁడు.

చ. జనకజయున్న నా బ్రతుకసత్యము నేమనియున్న నాపె యిం
కను మనియుంట కల్ల నుఁడి కావున నిద్దతిలోన నన్నె యా
మెనో విడనాడుఁడీ పదినెమీఁదనె పేరిమిడి యొక్కఁడైన నేఁ
జనియెద మీరలందఱును సౌఖ్యము కష్టము పొందుఁడిచ్చటన్.

(అని పోవుచున్నాఁడు.)

లక్ష్మ—(వారించి) అగ్రజన్మ! ఎక్కడికిఁ బోయెదరు? మీతో యీపురంబునుండి వెడలిన సీతమ్మలు వీరుముప్పురుమాత్ర మీసిరుల నెల్ల రెండుచేతులతోడ జుట్టు మనిజుట్టుకొందురా యేమి? మేమిదే మీయడుగులవెంట వెడలివత్తుము. మీసుందర పాదారవిందములను భజించుటకన్న మాకేమి భాగ్యంబు కావలయు?

రాము—అన్నయందు మీభక్తియేమి? నేనెక్కడకుఁ బోయిన మీ రక్కడకు రానేల? చాలుఁజాలు మీపొందు. అన్నయన్న మీకు భారమాయె. ఓ దైవమా? రాముఁడేటికీ భారంపు బ్రతుకు బ్రతుకవలయు? బ్రతికిన నేమిలాభము? దేనిని బావుకొనును?

సీ. ఘటి యశవాదమొందె, ననుజన్మతె యాజ్ఞను సల్పరైరి, యో
హితులును లేరు, కట్టయుఁకనేమని జీవముతోడ రాముఁడీ

కానకంపంగఁ దశరథన్న ఘనులు మీకుఁ
దెలియని తగవు లెందైనఁ గలవె యనఘ.

రాము — అనుజులారా!

ఉ. కాంతనె ప్రాణవిత్తములు గాఁదలపోయుచుఁ గంతమందు న
శ్శాంతము గట్టుకొన్న జనసన్నిధి మీర లుపన్యసింపఁగా
నెంతురుగాక నిందఁ దలయెత్తఁగ జాలక పత్నివాంఛ యా
వంతయులేని వీనికడనా యిటు మీర లుపన్యసించుటల్.

చాలుఁజాలు. మీవచోరచన చాతురీధురీణత్వము ప్రచురమయ్యె. వృధాకంతక్షోభమేల చేసికొనియెదరు? అపకీర్తిత్యాగముకన్న బంధుత్యాగము కష్టముగాఁ దోఁచెనా? లక్ష్మణా! నేఁటితో నన్నమాటఁ దప్పెదవా?

లక్ష్మ — (తనలో) ఓహో! ఈయనకుఁ గోపమంతకంత కతిశయిల్లుచున్నది. ఎన్ని విధంబులఁ జెప్పినను మావాక్యంబులను బెడచెవిని బెట్టుచుండె. పదుగురకుఁ దగవు చెప్పని ప్రాజ్ఞుండు తెగువఁబూనిన దగదని యెవ్వరు నొక్కి వక్కాణింపఁగలరు? సంప్రతసమయ ప్రచండదండధరుని భంగి ననుకరింపుచున్న యిమ్మార్తాండకులమండను నండఁజేరుదమన్న హృత్పుండరీకంబు గడగడవడంకెడు. ఏమిచెప్పుటకు నాలుక తడబడుచున్నది. హావిధీ!

ఉ. పట్టపుదేవియౌ సతిని బాపఁజిత్తముచేతఁ గానలన్
గుట్టలఁ బట్టఁజేసితివి క్రూరనిశాచరుచేత నెన్నియో
చెట్టలనొందఁజూచితి విసీ యది చాలక యా తలంచి లీ
పట్టున నాపెకున్మరల బాధను బెట్టఁగ నోరిదుర్మతీ.

నీకు మేమేమియపకృతి నొనరించితిమని మాకొంపకు నవస్థలు ఘటింపుచుంటివి? (యోజించి) ఒనరింపకేమి? నీమనుమఁడగు రావణుని జంపితిమిగదా? (కోపముతో)

చ. మనుమనిఁ జంపినారనుచు మాపయిఁ గోపముఁ బూనినాఁడు గీ
డొనరుపఁజేతగాక త్రపనొంచె యుపాయము వేఱులేక స
జ్జనసుతసీతకు న్వయిపఁజాలని నిందను గూర్చినావుగా
మనుమనిగాదు నిన్నె దునుమంగనువచ్చెదఁ గాచుకొమ్మికన్.

వేల్పుల పెద్దయని పేరుపెట్టుకొని యిట్టి వక్రకార్యంబు లాచరించుచుంటివా? నీయంతం బిప్పుడే నాచేతిలో నున్నది.

చ. తల పొగరెక్కి నీకుఁ దొలిదైవము నేనని శూలి గాంచి నీ
తలనొకదానిఁ ద్రుంచి పెనుతప్పునకుం దగుశాస్తి చేసెఁగా
నిలిపుల లెస్సవారితునకు నీనలుచేతుల తీఁటఁదీర్పఁగాఁ
దలఁపఁడు లక్ష్మణుండిపుడె తక్కువ తీర్చెదు దీర్చెదున్ సుమీ.

(ముందునకు నడుచుచున్నాఁడు.)

రాము — (వారించి) సౌమిత్రీ! తొందర నొందకుము. సృష్టికర్తయైన బ్రహ్మమీఁద నీకీ కినుకయేల?

చ. కొలఁగనినట్టి నీవదినెఁ గొంకక చంపుము చేతఁగానిచోఁ
గొలఁగల కోమలిన్విడక గూడిన రాముని వీనిఁ జంపి నీ
కులమునకున్ యశంబు నొనగూర్పుమ యీగుయి తెన్ను లేదుడున్
దలఁపఁగనేలకో మఱొకదారినిఁ బాపము నాక తమ్ముఁడా.

తమ్ములారా! మొగమోటములేక నేఁజెప్పు నాకడసారిమాట వినుఁడు.

చ. జనకజయున్న నా బ్రతుకసత్యము నేమనియున్న నాపె యిం
కను మనియుంట కల్లనుఁడి కావున నిద్దతిలోన నన్నె యా
మెనొ విడనాడుఁడీ వదినెమీఁదనె పేరిమి యెక్కడైన నేఁ
జనియెద మీరలందఱును సౌఖ్యమొ కష్టమొ పొందుఁడిచ్చటన్.

(అని పోవుచున్నాఁడు.)

లక్ష్మ — (వారించి) అగ్రజన్మ! ఎక్కడికిఁ బోయెదరు? మీరే యీపురంబునుండి వెడలిన నీతమ్ములు వీరు ముగ్గురుమాత్ర మీసిరులనెల్ల రెండుచేతులతోడ జుర్రుమనిజుర్రుకొందురా యేమి? మేమిదే మీయడుగులవెంట వెడలివత్తుము. మీసుందర పాదారవిందములను భజించుటకన్న మాకేమి భాగ్యంబు కావలయు?

రాము — అన్నయందు మీభక్తియేమి? నేనెక్కడకుఁ బోయిన మీరక్కడకు రానేల? చాలుఁజాలు మీపొందు. అన్నయన్న మీకు భారమాయె. ఓదైవమా? రాముఁడేటికీ భారంపుబ్రతుకు బ్రతుకవలయు? బ్రతికిన నేమిలాభము? దేనిని బావుకొనును?

చ. సతి యపవాదమొందె, ననుజన్మలె యాజ్ఞను సల్పరైరి, యే
హితులును లేరు, కట్టయిఁక నేమని జీవముతోడ రాముఁడే

క్షితిపయినుండఁగావలె నినీ యెటులో యొకభంగిఁ జంపుమీ
నతులనుగాంచియైన వృజనంబని యెంచఁగఁబోకు ఖడ్గమా !

(నఱుకుకొనఁబోవుచున్నాఁడు.)

లక్ష్మ—(ఖడ్గమును దీసికొని)

ఉ. రామను గానలో నునిచి రమ్మనిచెప్పిన యంతమాత్ర నీ
రామునిమీఁదికేగెదె పురంధ్రిని సత్యవచోసమేత సీ
తామహిళాలలామ నతిదారుణభంగిని డింపనున్న యీ
పామరు నీకులాపళదుఁ బ్రాణముల న్గొనకేవు ఖడ్గమా !

(నఱుకుకొనఁ బోవుచున్నాఁడు)

భర—(వారించి) లక్ష్మణా ! మీకీవెఱ్ఱియేటికి ? చాలుఁజాలు. మిమ్ములను మీరే పరిపంథులనుగా భావించితిరా యేమి ?

రాము—భరతలక్ష్మణశత్రుఘ్నులారా ! త్రికరణశుద్ధిగాఁ జెప్పెదు నావాక్యంబును వినుడు.

తే. గీ. సీత కింక రాముఁడులేఁడు సీతలేదు
రామునకునింక సౌఖ్యమె బాము పడితి
మింతవరకు ఋణముదీఱె నీదినంబు
తోడ మాఱుపల్కకుఁడు నాతోడునుండు.

సుమిత్రాప్రథమ తనూజా! లక్ష్మణా ! నీవే పోయిరమ్ము. ఇందులకు దప్పినఁ బితృపితామహాగతికిఁ దప్పినట్టేసుమా !

లక్ష్మ—ఓదయామయా ! దైవమా ! ఇమ్మహాత్మ్యుండు తుట్టుటకుఁ గంటపాళంబుగా నొట్టునుగూడఁ బెట్టెను. ఇంకదప్పించుకొను టెట్టు ?

ఉ. ఎంతయు కాళ్ళఁ ద్రేళ్ళబడి యేబతిమాలిన స్వాంతమందునా
వంతయుఁ బుట్టదయ్యె నకటా కరుణారసమన్న మాటయే
యింతకు సీతకర్మ మిటులీడ్వఁగ నెంతటివారు నేమి గా
వింతు రితండు పెట్టినది భిక్షగదా మఱియెంతవారికిన్.

ఈదుష్కార్యంబును జేతులారఁ జేయుమని నావ్రాఁతయుండె. తప్పించుకొందమన్నను నాకుమాత్రము తప్పకున్నది. ఔరా! గురువులయాజ్ఞ యెట్లుపీడించుచున్నది. నేనేమిసేయుదును ? సీతాదేవిని గానకుఁ దీసికొనిపోయెదనుగాక.

ఓలక్ష్మణా ! అగ్రజాజ్ఞాపరిపాలన విధాన దీక్షాబద్ధకంకణా ?

చ. వనముల వెంటనంటి పదపద్మములన్ భజియించి లక్ష్మణుం
డనుజులయందుఁ జేతులకు నక్కఱకబ్బెనటన్న మన్ననన్
గని యదికాల్పగాఁ నదుముకట్టుచుఁ బెత్తనమూని యిట్టులీ
యనఘునికొంపదీయుదువె యక్కట పాపముపండిపోవదే.

హా ! హతదైవమా !

ఉ. ఖరుఁ బురుహూతజిత్తు దశకంఠుని మాఱ్కొని యుగ్రదీర్ఘసం
గరముల వారిపాలఁబడి కట్టెఁడి నే మరణింపకుండుటల్
పరమ పతివ్రతామణియుఁ బాపవిదూరయు నెల్లస్త్రీలకు
న్వరవడియైన సీత విపినంబున నొంటిగ డించిరానొకో ?

ఓతల్లీ ! వానినీమతల్లీ ! సుమిత్రాదేవీ !

చ. కనికని పాయసాన్నమును గైకయిఁ గోసలరాజపుత్రియున్
గొనుమని యేలయిచ్చిరొకో మఱియిచ్చినఁబిండమదేలయ
య్యె నయిన నేలపుట్టవలె నేనిటఁబుట్టిన నేలగొంతు బ
ల్మిని బిసుకంగ వైతి న్నను మీకొడుకన్నను మీకుఁ దప్పగున్.

(యోచించి మాయమ్మ నన్ను నిందించుకొననేల ? ఒకవేళ నేను బుట్టక యున్నను మాయమ్మ కనకున్నను సీతాదేవికి మాత్రమీ చెట్టతప్పిపోవునా ?

చ. ఎలమిని రత్నగర్భకు జనించిననేమి విదేహుచేతులం
దలరిననేమి యాదశరథావనిజానికి నెంచఁ బెద్దకో
డలయిననేమి యీమె యకటా యొకనాఁటికి సౌఖ్యమెట్టిదో
కలనయినన్ బరాకునను గాంచియెఱుంగదు పుట్టువెట్టిదో.

సమస్త సద్గుణ గణోపేతా ! సీతా !

ఉ. పుట్టినయింట నేసుఖముఁ బొందినదానవొ గాని యమ్మ యీ
మెట్టినయింట నెన్నఁడొక మేలు నెఱుంగ వెఱుంగకుంట గా
కిట్టిదురంతకష్టములనే పడుచుంటివి రామచంద్రుఁ జే
పట్టియు మూడుబంతులను వ్రాసిన కట్టెఁడిబ్రహ్మ వ్రాఁతచేన్.

రాము—తమ్ముఁడా ! లక్ష్మణా ! నిందుజాఁలాలి నేనెపంబున నడుకానలోడింప వత్తునాయని శంకింపవలదు. దానికొక్కయుపాయంబు చెప్పెదను వినుము.

మొన్న నొకనాఁడు శుద్ధాంతంబున నేకాంతంబుననుండ సీతాకాంత మందాకినీప్రాంతారణ్య పుణ్యాశ్రమంబుల యందు మునికన్యలతోడం గూడి యాడుకొను వేడుక తనకుంగలదనియు నీ మనోరథంబును శీఘ్రకాలంబులో నెరవేర్పుఁడనియు నన్ను బ్రార్థించెను. కావున నదిసాకుగా నశ్రాంతపాంథపరిశ్రాంత్యపనోద సంగయగు గంగకుఁ జెంగట నా కుజాతోటజంబుప్రాంత విడిచిరమ్ము. నీకు మేలు కలుగుఁగాక. పొమ్ము. (నిష్క్రమించును.)

లక్ష్మ—మాసోదరు నాజ్ఞ యక్రమంబైనను మీరుట క్రమంబుకాదు; కావున నేనిప్పుడే యప్పుడమిపట్టిని వల్మీకసంభవనాశ్రమపరిసరంబున డించివచ్చెద. (నిష్క్ర)

భర—హా! హతదైవమా! తమ్మి చుట్టంబు కొలంబున కెట్టిచెట్టపుట్టెను. (ని.)

శత్రు—ఏ కాలమున కేది సంభవము కాగలదో యది యనుభవింపకతప్పించుకొన ధాతకుఁగాని వానితాతకుఁగాని వశమా? మనసుసరిపోక పరితపించెదము కాని మనచేత నేమి కాఁగలదు? దీనరక్షణ పరాయణుండగు నారాయణుండే నట్టడవిలో నున్నను బుడమిపట్టి నోముఁగావుత. (నిష్క్రమించును.)

శ్రీరస్తు.

కుశలవనాటకము

ద్వితీయాంకము.

అరణ్యము.

(సీతయు లక్ష్మణుఁడును బ్రవేశించుచున్నారు.)

సీత—

చ. అరదముధూళిగప్పెను ధ్వజాగ్రములందున గ్రద్దలాడెఁగా
విరి దిశలెల్లఁ గ్రమ్ముకొనె ఫేరవసంఘము కూయఁజొచ్చె భా
స్కరుఁడు వెలుంగుమాసె దివసంబునఁ దారలుగానవచ్చె నీ
ధరణిచలించుచుండె జలదంబులు గర్జిలుచుండె లక్ష్మణా.

లెక్కకొక్క శుభ శకునంబైనను గన్పట్టకున్నది. ఏమికీడుమూఁడునోయని మది బెదరుచున్నది. మది బెదర నేల? సకలసద్గుణమణిగణధరుఁడును నిజభక్తావనపరుండును బలవదరిపు మదవిదళన నిశితాసికరుండును కౌసల్యాగర్భపయఃపారావార రాకాసుధాకరుండును, రఘుకులవరుండును నగు నావరుండు మదీయహృదయ సరసీరుహంబునఁ గాపురంబు నేయ నరిష్టంబులు సంభవించునా? కైకొనునది నాథుని యాజ్ఞ. బోవనున్నది వాల్మీకిపుణ్యపర్ణశాల. సందర్శింపనున్నది వాచంయమీంద్ర పురంధ్రులను. తోడనున్నది లక్ష్మణుఁడు. ఏమిభయము? కుడికన్నదరుచున్నది. అంతకంతకీయపశకునంబు లతిశయించుచున్నవి. శుభశకునంబన్నమాట కలలోని వార్తయయ్యె. మందునకైన లేదయ్యె.

చ. అపశకునంబు లెన్నొ గననయ్యెడిఁ గావున నీఫలంబు నా
ధవునకు నామఱందులకు దత్కులమిత్రులకున్ మదీయ బం

ధువులకు ముప్పుర త్తలకుఁ దోడగు వారికిఁ గాకయుండు న
ట్లు వరమనుగ్రహింప సురలోకములార నుతింతుమిమ్ములన్.

లేదా యెవ్వరికి లేకుండఁ జేయుఁడని మిమ్ముం గోరెద. సర్వ శుభాస్పదంబులగు మత్ప్రాణనాథుపదంబులె భద్రంబు లొసంగుగాక. ఎన్ని చందంబుల ధైర్యంబవలంబింతమన్నను బట్టువడకున్నది. లక్ష్మణా !

సీ. పసుపుబట్టలతోడ భవదగ్రజన్ముండు భార్గవు నెదిరించు పట్టునందు
వల్కలంబులతోడ వనమున కీవేనుఁ గూసలేయుఁడు పోవుకాలమందు
హా తమ్ముఁడా లక్ష్మణా హతోస్మియటంచు దానవుండఱచినతఱుణమందు
వనరాశి నాతోడ దనజుండు దాఁటుచు నీచ్ఛవాక్యములాడు నిముసమందుఁ
తే. గీ చిత్తమంతగా ధైర్యంబు చెడకయుండెఁ
గాని యిప్పుడదేమొ యకారణముగ
గిరగిరతిరుగుచుండె బొంగరము కరణి
మేటినుడిగుండమట్లు నేమిగతిమఱది.

చిత్తమంతయు వేయిచేతులు పెట్టి కలచినట్టున్నది. మత్కాంతుండు నితాంత సంతోషాక్రాంత స్వాంతుండై భవదిష్టంబులు వేఁడుమన వేఱొండేదియైనం గోరక గోలనై క్రూరపంచాస్యవారణ శార్దూలవరాహ ప్రముఖమృగసంచార ఘోరకాంతారంబును గాంచ నేలకోరితిని ? ఇట్టి పాడుబుద్ధి నాకేలపుట్టె ? మున్ను పదునాలుగేండ్లడవులయందు బడలి బడలి మగుడ నేనడవిని జూడవేడితి ? నామనోహర సుందర పాదారవిందంబులను డెందంబమందానందంబు నొంద నర్చింపక యేలవిడిచి వచ్చితి. నొచ్చితి గతించినదానికి వగవ నేమిలాభము కలదు ? "బుద్ధిఃకర్మానుసారిణీ" యనునూరిజనోక్తి సత్యయగునా? (గంగను జూచి సంతోషముతో) లక్ష్మణా ! సువర్ణ సరోరుహావృత్త సారంగయు శీతవాతావహ్యాతాతితాపపాంథాంతరంగయు రంగదుత్తుంగ తరంగ మాలికాడోలికాందోళిత శతాంగాంగ ప్రముఖ పతంగయునైన గంగం గంటివే? ఈనదిం గాంచుటంజేసి చిత్తంబు కలఁకయంతయు నేవలనికోపోయినది. ఏమి నాభాగ్యము ?

లక్ష్మ—(తనలో.)

చ. తనపతియానతిన్ దనకుఁ దప్పకమూఁడెడు కీడు రెండు ని
ట్లని యెఱుఁగంగ నేరక వియన్నదిఁ గాంచుటచేత నిప్పితం

బొనరెనటంచు సంతసిలు చున్నది యిట్టి యమాయసాధ్వికే
యనుభవఁ జెప్పఁజాలుదు మదగ్రజు ఘోరతరాజ్ఞ యక్కటా.

చెప్పకయుండు టెట్లు ? చెప్పు టెట్లు? అయ్యో! నాకిది గండముగానున్నది. (విచారమునభినయించును.)

సీత—

ఉ. కాంచినయంతమాత్రమునఁ గష్టములన్నియు బాపునీనదిన్
గాంచియు సంతసంపవు కారణమేమియొకాని నవ్యశో
భాంచితమైననీదు వదనాబ్జము తొల్లిటి తేటఁబాసి కా
న్పించెడుఁ దేరుపై నడుగుపెట్టినదాదిగ నూర్మిళాపతీ
విలయిాలీల మొగంబును జిన్నఁబుచ్చుకొంటివి ?

ఉ సొమ్ములనెల్ల లాగుకొని సొంపగువల్కలుగొంచు నారచే
లమ్ముల నిచ్చి నీయనుజు లక్ష్మణరాజితు నిన్ను నన్నుఁ గై
కమ్మ పురంబునుండి వనికంపెనుపట్టున నైన నంతదుః
ఖమ్మును బొందవోయనఘ కారణమేమిపుడిట్టు లేద్వఁగన్

చ. ఘనమగుశక్తి చేత దశకంఠుఁడు పోరినయప్పుడైన ని
న్నని మొన నింద్రజిత్తు నిశితాస్త్రపరంపరఁ గుప్పినప్పుడై
నను నిసుమంత యేని వదనంబునఁ గాంతిఁ దొలంగలేదె సౌ
మనుకులదీప యీపిటికిమందివు డెవ్వరు పోసినారొకో.

లక్ష్మ—(ఉచ్ఛ్వసించును)

సీత—లక్ష్మణా ! ఇంటిమీఁద మనసుపోయినాయేమి ? మనము తీసికొనివచ్చిన నూతనాంబరాభరణంబుల నిప్పుడే మునివాసినుల కొసంగి మరలుదము. ఈనదిని దరించి యావలదరికిఁ బోవుదమా ?

లక్ష్మ—అక్కడఁ దరణియున్నది. పోవుదము. (పరిక్రమించి)

తే. గీ. భంగములతోటి భయదమై పరఁగుచున్న
యీనదిని దరింపఁ గలము గాననయ్యెఁ
గాని యంతఃకరణకు వృద్ధి గాంచుచున్న
నానుశోకాబ్ధిఁ దరియింప నావలేదె. (విచారము సూచించును)

సీత—లక్ష్మణా ! మార్గము తప్పుచున్నట్టులున్నది. చూడుము.

సీ. మునిబాలనిగమాధ్యయనఘోషములుగావు వ్యాఘ్రేభ కేసరిధ్వనులుగాని
దేవార్చనసుమ ధాత్రీజాతములుగావు కంటకోపేత వృక్షములుగాని
తాపసోత్తమహోమదహనకీలలుగావు ప్రజ్వలత్కాననవహ్నిగాని
వాచంయమీశ్వర పర్ణశాలలుగావు బహుభయంకరగుల్మవాటిగాని,

తే. గీ. చూడ మోదంబు కలిగించు చోటుగాదు
చూడ ఖేదంబు కలిగించు చోటుగాని
బాటఁ దప్పితొ భ్రమపడి వచ్చినావొ
భానురశ్మియేనిఁ జొరనివనమునుమ్ము.

చ. మునులనివాసమైన సుమముల్ కుశలన్ గొనిపోవుఛాత్రులెం
దును గనిపింపరేల శిఖి ధూమపువాసన దోఁచదేల కా
ననపుమృగంబు లొండొరులు నైజవిరోధముఁ బాయవేల యో
యనుఁగుమఱంది యింకయిన స్యందనమున్ మరలింపు వెన్కకున్.

లక్ష్మ—హా హతదైవమా (విలపించును)

సీత—ఏమిలక్ష్మణా ! విలపించుచున్నావు. మనవారికి భద్రమేకదా ?

ఉ. తప్పగుకార్యమేది యతిదారుణభంగి నొనర్చి తన్నకుం
జెప్పక నన్నుఁ దేవుగద చెన్నఁటిబుద్ధిని సజ్జనాళికే
ముప్పునుజేయలేదుగద మోహవశంబున నన్నుగాంచి వా
తప్పుల బల్కలేదుగద తాలిమి దూలఁగనేల చెప్పుమా.

శరణని చేరు దీనులను సాఁకవైతివా ? గురులనుజూచి యుపహసించితివా?
కాని కార్యమేమిచేసితివి ? ఇప్పుడింతగా వాపోవుటకుఁ గారణంబెయ్యది ?

లక్ష్మ—చ. వెలఁదులు తాళవృంతములు వీవఁగఁగర్బురహర్మ్యమందుఁబెం
పలరఁగనుండుసాధ్వి నిను హస్తిమృగాధిప ముఖ్యసత్త్వసం
కులభయదాటవీస్థలినిఁగొంకక నిల్పవనాకుఁ బాపభీ
తిలవములేదు తెంపునను దెల్పెదఁగానిన దుష్టకార్యమున్.

సీత—అంత దుష్టకార్యమేమి యొనరించితివి? అట్లొనర్చుటకుఁ గతమేమి ?

లక్ష్మ—ఉ. చూతము నాశ్రయించి కడుశోభిలుచుండెడు మాలతీలతన్
జేతను ద్రుంప వహ్నిని గసింబడ వైచినయట్లు రామభూ

నేతను బొందిగ్రాలు నిను నెవ్వగ కాకరమైనకాననలో
ఛీతిలఁడించినాఁడ నవివేకుఁడ మత్తుఁడ దుష్టచిత్తుఁడన్.

సీత—మీయన్నగారితోఁ జెప్పక నన్ను దీసికొనివచ్చితివా యేమి? ఎందులకు?

లక్ష్మ—కాదు. మాయన్నగారి యాజ్ఞప్రకారముననే.

చ. కనికరమన్నమాటవిడి కాననసీమల నిన్నుబోలు సా
ధ్విని నపరాధదూరఁ గడుఁదెంపున వీడెడు దుష్టునన్యు నొ
క్కనిఁ గననేరకంటె నది గాదనకిఖులుఁడొప్పి లోకమా
తను గొనివచ్చినాఁడకట దైత్యుఁడుగాక మనుష్యమాత్రుఁడే.

ఉ. పూనఁగరాని కార్యమును బూనిన యీకులహీను లక్ష్మణున్
బ్రాణమువోవ నట్టిపుడె పాయకశాప మొసంగు లేనిచో
జ్ఞానములేక యీగతి నకార్యము లెన్నియొ చేయుచుండి లో
కాన నఘోరకర్ముఁడగుఁ గావున నెట్టెటొ మట్టుపెట్టుమా.

సీత—మీయన్నగారే చెప్పినచో నిందు నీతప్పేమియున్నది? నీకేల శాపమొసంగ
వలయును ? నట్టడవిలో డించిరమ్మనియా నాథుని పిట్టపిడుగువంటి యాన.

చ. కనకమృగంబువెంట వడిగాఁ జనుకాలమునందు లక్ష్మణా
జనకజనుమ్మియంచుఁ బలుసారులు పేర్మిమిడిచేత నీకుఁ జె
ప్పినపతి నన్ను నీకరణి వీడఁగఁబుచ్చునె యేదియో పరా
కున విని యిట్టులాసితివి గుండెలు బ్రద్దలు సేయువాక్యమున్.

పరాకు కానిచో నేనీశిక్షకుం దగుతప్పేమి చేసితిని ? జాగరూకుండవగు నీకుఁ
బరాకెక్కడిది ? నాకేదియుఁ దోఁపకున్నది. కారణంబును జెప్పుము.

లక్ష్మ—స్ర. రక్కసుఁడట్లుమక్కువఁ బురంబునకుంగొని పోయి యొక్కరోఁ
డక్కడనుంచుకొన్న జలజాక్షిఁ గ్రహించి నిజాన్వయంబు పే
రెక్కడుమంటఁ బెట్టె మనయేలిక రాముఁడటంచుఁ గ్రొవ్వునన్
ముక్కిడిమూఁకలాడ నతిరోషముతో ననుజేరి యిట్లనెన్.

సీత—(ఆతురముతో) ఏమని ?

లక్ష్మ—మీవదినె కోరినప్రకారము వాల్మీకి పర్ణశాల సేవంబుగాఁ దీసికొనిపోయి
ఘోర కాంతారంబున డించిరమ్మని.

సీత—హా దైవమా (మూర్ఛిల్లును.)

లక్ష్మ—మదగ్రజుండు నిత్యసత్యవ్రత నిరతుండేని సీతాదేవి మూర్ఛనుండి లేచుం గాక.

సీత—(లేచి) సౌమిత్రీ,

చ. అనలుఁడు సచ్చరిత్ర యని యాడఁగ నమ్మిన నన్ను నేలి యే
జనుఁడో వచించినట్టి నుడి సైఁపక కానకుఁ బంపనౌనె వం
వినఁ నిది యిట్టులంచు నొకవేళను బల్కఁగరాదె తన్ను దే
వుని బలె యెంచు నీయతివ పూర్తిగ మాటకుఁ గూడ నోఁచదే.

మ. నిగలోఁ బువ్వులు వాడకుండ నను నీజ్యేష్ఠాగ్రజుం డీవును
న్నగలున్ రేలును జేతనో మిపదిహైనాల్గేండ్ల రణ్యంబులో
నగరంబందునఁ జేర్చి కట్టకడకున్ నన్ నిండుఁ జూలాలి నే
మృగమో మెక్కఁగఁ గాననుంచితిరివే మీ రాజధర్మోక్తముల్ ?

మిమ్ము ననవలసిన పనియేమియున్నది? అపవాద మొందిన యతివను భరించుట మాత్రము యుక్తమైనకార్యమా ? నలువురు నవ్వకుందురా ? దుష్టురాల నైన నన్ను వర్జించి మీ కులంబు ఘనంబును గాపాడుకొంటిరి. అగణ్యలావణ్యాసదనంబైన మీ సోదరు వదనంబును సకలలోక క్షేమకరములైన కరములను సర్వశోభాస్పదంబులగు పదంబులను విలోకింపనుగాఁబోలు ?

లక్ష్మణా ! నీవైన నిది యిట్టులని చెప్పి తీసికొని రాకపోతివి ? అట్లు తెలియఁజేసినచో నీసీత,

సీ. కడసారి చూపిదిగదయని కన్నుల కఱవుదీరఁగ మోముఁ గాంచకున్నె
పలుకుల కీనాఁడె పొలిమేరగాయంచుఁ గలమాటలన్నియుం బలుకకున్నె
యాశ్లేషమునకిదే యవసానమాయంచు నింపుమైఁ గదుఁ గౌఁగిలింపకున్నె
యీ పుట్టువందు నుద్యాపనమా జోహారులకంచు జోహారు సలుపకున్నె

తే. గీ. మనకు దాంపత్యమున కిదే మంగళంబ
యనుచు మఱిమఱి పలుమాఱు లడుగకున్నె
చెల్లె నాబుణమిఁక నాకు సెలవు పోయి
వత్తునా యనుచుఁ గాని నోరెత్తకున్నె ?

లక్ష్మ—అవును. ఎన్నితప్పులైనను నాయందే యున్నవి

సీత—నీతప్పేమియున్నది? అన్నగారిశాసనంబు తమ్ముఁడు నిర్వర్తించుట విధిగదా "పితృపమోజ్యేష్ఠ" యను న్యాయము తెలిసిన నీవంటివాఁడ వుపేక్షింతువా ఇంతకు మీయన్నగారు నిగ్రహానుగ్రహ సమర్థులు గదా !

లక్ష్మ—అమ్మా! ఎవరిశాసనమేమున్నది? ఎవరుచేసినదేమియున్నది? చేయుటకొకఁ సమర్థులా? కష్టదశయందు నుండుటచే నిట్లంటివి కాని నీకుఁ దెలియనిదేమి యున్నది?

చ. మనుజుఁడు పూర్వజన్మమున మంచియొనర్పఁగ సౌఖ్యమబ్బు నె
గ్గొనరుప దుఃఖమబ్బు వెదియో నలువవ్రాత నేమియేమియో
కనవలె నంచు నెంచెదము కాని పురాకృత మెట్టులుండునో
యనుభవమొందకుండఁ దరమా యలధాతకు వానితాతకున్.

సీత—ఔను. నాకర్మము నేనే నిందించుకొనవలయును. అజ్ఞానముచేత బల్కితి భాస్కరవంశ సంభవులగు మీయందొక్క దోషములుండునా ?

చ. నగరుననుండ కుగ్రవిపినంబున గాసిని గాంతునంచు నే
వగవ రసాన్నముల్ తినక పర్ణములన్ దిననయ్యెనంచు నే
వగవను గాని నాథుపదపద్మము లన్వీడనయ్యెనంచు నే
వగచెద నెన్నఁడే నవధి పాయక కల్గునో లేక కల్గదో.

ముందేమికానున్నదో? ఇప్పటి కీదుర్దశ వాటిల్లినదికదా? దుశ్శకునంబు తోఁచినప్పుడే సంకటము సంభవించునో యని సౌమిత్రి యరదంబు మరలింపుమాయ నాలుక చివరకువచ్చి యంతలోఁ బతి బంపినప్పుడుతప్ప మఱియొకప్పుడు మునికాం తలను బరికించుభాగ్యంబు వలనుపడదని గట్టిగ బిగపట్టితిని. నట్టడవిలో నిట్టియిడుమం గుడుపుమని నానొసటివ్రాతయుండ నప్పుడేల నాలుకజాఱును? ఒకవేళ నాలు జాఱి సేననినను త్రిభువనంబులందు నడ్డములేని నాథుని శాసనం బెట్లు లతిక్రమ యింబు ?

లక్ష్మ—లోకమాతా ! సీతా !

చ. విడువఁగరాని రాముని విధి వీటికిఁ బొమ్మనుచున్న నొంటిగా
నడవి నినుఁడు నీయునికి యచ్చటికిన్ జనఁబోవుచుండి నా
వెడి విటులాట నిక్కొలునిలచేదు దునమ్మ యుంపాయముండినన్
దడయక పల్కుమమ్మ ఘదతామతసంబుల నేను మొక్కెదన్.

త—చ. పడఁతుక సౌఖ్యము న్విడిచి వల్కలముల్ ధరియించి భర్తమా
యడుగులుగొల్చి కాఱడవులందు భరింపఁగరానికష్టముల్
కుడిచి ఫలాలు తెచ్చి యివిగో జననీ గొనుమంచు నిచ్చి ప్రే
ముడిగొనినట్టి యోయనఘ పోయెదవే ననువీడి యెయ్యెడన్ ?

క్ష్మ—ఉ. ఎంతయుఁ బ్రొద్దునీకరణి నేడ్వకుమమ్మ విషాదమార్పు నీ
చెంతను జుట్టపక్కములు చేరెడువారెవరమ్మ తావక
స్వాంతమునందు రామపద పద్మము లేమఱకమ్మ యవ్వియే
యెంతకుఁ జాలునమ్మ సెలవిమ్ము కృపామతిఁ బోయివచ్చెదన్.

అయ్యో ! పోవు టెట్లు? ఘోరగహనంబున నీయమ్మను డించి యేగుటకుఁ గాళ్ళా కున్నవి. మనసొప్పకున్నది. దారి కనుబడకున్నది. హా దైవమా! (విలపించును)

త—చ. అడలకుమన్న మీవదిన యందలిపేర్మిముడివీడుమన్న యే
గడియకు నేదిసంభవము గాఁగలదో కనజాలమన్న ము
న్నడచినకష్టముల్ మరలగాంచఁగ నావిధియుండెనన్న యే
మడియుదునంచు నెంచి యణుమాత్రముఁ జింతిలకన్న లక్ష్మణా.

పోమ్ము. ప్రొద్దెక్కినది. ఇంటికి నేగవలసినవాఁడవు కాని యిచ్చట నుండువాఁడ కావుగ[illegible]

క్ష్మ—వ[illegible]నుఁడు మాయలక్ష్మణ హతోస్మియనంగ విచారమొంది నే
న్వెసఁగని వజ్రపాతగతి నిష్ఠురవాక్యము లాడినావు గా
న సిలుగువచ్చునంచనక నట్టడవిన్విడి యేగినాఁడ నో
యసమగుణాంబురాశి జనకాత్మజ యేమని యిప్పుడేగెదన్.

త—సౌమిత్రీ ! పోమ్ము. నాకర్మమునకు నీవేమిచేసెదవు ? పూర్వజన్మంబున నందేదంపతుల నెడఁబాపి సంతసించితినో యిప్పుడు తత్ఫలంబు ప్రాప్తమయ్యెను.

క్ష్మ—అమ్మా ! పోయెదనుగాని,

శశికాంతసౌధరాజము లెక్కుమకు నీవేమాడ్కిఁ గొండలెక్కఁగలవో
పూలపై నడువంగ సోలునీవేలీల నడవి ముండ్లలత్రోవ నడువఁగలవో
చిలుకపలుకుల కాత్మఁదలఁచు నీవేభంగి నుగ్రమృగధ్వని కోర్వఁగలవో
పండువెన్నెలలకు వడగొట్టు నీవెట్లు చండాతపములకు సైఁగలవో

ఆ. వె. స్వప్నమందు నేని భర్తను విడియుండఁ
జాలవెట్లు విడిచి తాళఁగలవో
తెలియదేమి నాకుఁ దెలిసిన దిక్కెది
చేయువాఁడఁ గఠినచిత్తజనుఁడ.

సీత—లక్ష్మణా ! ఇంక నాకు భగవంతుఁడే దిక్కు. నీవు పొమ్ము.

ఉ. ఎన్నఁటికైన నాధవుని నీకను లన్గను భాగ్యరేఖ నా
కున్నదొ లేదొ యయ్యది గుణోదధి దేవుఁడెఱుంగు నట్లుగా
కున్న శరీరము న్విడుతు నోడక యెట్టులనన్నఁ జెంతనే
యున్నది విన్నవాక మడుగున్నవి వ్యాఘ్రమదేభసింహముల్

లక్ష్మ—(చెవులుమూసికొని) రామ రామ ఎంతమాటనాడితివి ?

చ. కనుగొనకప్పుడొక్క త్రుటికాలము నోర్వని జీవితేశుఁడే
మనసును రాయిసేసికొని మాయురె గూబబలెన్ జరింప నీ
వనమునకంపెనంచు బలవంతపుఁ జావును జావ కెట్టిటో
కనులను రెంటిమూసికొని కాలము మెల్లఁగ వెళ్ళఁదీయుమా.

సీత—నాగతి యేమికానున్నదో ! చావైన వలసినప్పుడు వచ్చునా ? బ్రహ్మదేవుఁడిచ్చిన బత్తెము తీఱవలయును గదా !

లక్ష్మ—గంపంతబలఁగంబుండియు దిక్కుమాలినదానివలె దురపిల్లుచుంటివా ? ఎంత కష్టమెంతకష్టము. జననీ ! జననీ ! (ఏడ్చును)

సీత—చ. పదిపైనాల్గువర్షములు వానల కెండలకోర్చియోర్చి మా
పదముల నాఁడుతోఁడువలెఁ బాయకభావములో మెలంగుటన్
వదలఁగఁగాళ్లురాక ననుబల్మఱుఁ జేరఁగ బల్కనేదియో
యిదియనలేక పెద్దయెలుఁగెత్తి యదేలనిగాఁగ నేడ్చెడే ?

ధీరుండవుకాదా ! ఆపదలయందుగదా ధైర్యము వహింపవలయును. పురుషుండవు నీవే వెక్కివెక్కి పొక్కిననింక నాబోఁటి బోటులెక్కా? సర్వము తెలిసిన నీకేమిచెప్పవలయును ? నీవరిగి సకలసుగుణాభిరాముండును నీలతోయధరసన్నిభశ్యాముండును మదవద్విపకులసందోహవిరాముండును భూపాలసుత్రాముండును నగు శ్రీరాముని సన్నిధిఁజేరి నామాఱుగా నమస్కరించి కరంబులు జోడించి య[illegible]నవి చేయుము.

చ. అనుజునితోడవచ్చి రణమందునరావణు రూపుమాపి వే
ననుగొనివత్తురంచపుడు నాయుసురు బైటా నిల్పియుంటి నిం
క నిపుడు మీరలేవిడువఁ గాయముఁ బాపెద మిమ్ము భర్తగాఁ
గనుఁగొన జన్మజన్మములఁ గారుణికోత్తమ నేఁ దలంచెదన్.

పిదప మాయత్తలకు ముగ్గురకు నభివందనం బాచరించితిననియుఁ జెప్పుము.
కౌసల్యామహాదేవితో నిట్లు చల్లగఁ జెప్పుము.

చ. వలదని నీవు సత్కరుణఁ బల్కినపల్కులు సమ్మతింప కీ
స్థలమును జేరి నీ చరణదాస్యముఁ బాసితి నింకఁ బెద్దకో
డలపయిఁ గల్గు ప్రేమ నకటా యుదకంబులతోడ వీడు మై
థిలి నడుకాననంపితని తీవ్రము సేయక నీదు కుక్షినన్.

భరతశత్రుఘ్నుల నడిగితిననియు దీవించితిననియుఁ జెప్పుము. పతులేసతులకు గతులని మాచెల్లెండ్రకు నెఱిఁగింపుము. ఎల్లచుట్టంబులను గూర్చువారలను సీతయను నొక్కతె కలదని జ్ఞాపకముంచుకొనఁ బ్రార్థించితినని నివేదింపుము.

లక్ష్మ — అమ్మా ! నీవేదియో చెప్పుచున్నావు. విచారసాగరమగ్నుండనగు నాకు జెవిని జొరకున్నది. నిన్నిట్లు లేకతంబుగా విడిచి యేగుటకుఁ జిత్తమొప్పకున్నది. హా దైవమా ! నేఁటితో సూర్యవంశఋణంబు దీరెనా ? అకటా ! కాలమెంత విపరీతమయ్యెను.

సీత — సౌమిత్రీ !

చ. బంగరువంటికాఁపురము పాడయిపోయెను సీతతో నటం
చుం గడుఁ బొక్కఁగావలదు సూర్యకులంబు యశోధనాత్రి వా
సింగని వేయియేండ్లకును నేమమునుండవలెన్ మఱియొ మి
మ్ముంగని లక్ష్మణుండు మది మోదమునొందవలెన్ గుణోదధీ.

చ. అడవులఁ బుట్టినిల్లువలె నారసి యొప్పెడు గుడ్లగూబకై
గడిమను మంచు నానుదుట వ్రాయఁగ నావిధి మూఢుబంతులన్
గడుపిటులబ్బునే జొచ్చెదవు కాలము కర్మము తూసముట్టిన
ప్పుడెవరి కెవ్వరయ్యా వినవో శివశివో ముఱిఁదీ గుణోదధీ.

అంతియే కాక,

నలువురుగుంపుగాఁ గలిసి నాతల పైనిడిపట్టితప్పు భూ
తలమున నెట్టివారికిని దాఁటఁగఁ జెల్లని రామునాజ్ఞ నీ

తలఁపునఁ బెట్టి తొంటితగు తాలిమిఁ బూనితివేని నీమైక
వలవల యిట్లు లేడ్చెదవె వచ్చినదారిని బోకయుండువే.

లక్ష్మ — అవును. రామాజ్ఞ నన్నెంతను బాధింపుచుండుటలేదు ? మొట్టమొదట నిన్ను ఘోరకాంతారంబునకుఁ దీసికొనివచ్చునట్లు చేసెను. ఇప్పుడు డించిపోవునట్లు చేయుచున్నది. పోయెదనుగాని యొక్కటి వినుము,

చ. పొలఁతులమిన్నలందు నిను బోలినదానవు నీవయౌట నిన్
బలికి మఱొక్క మానినిని బల్కఁగనుండుట నీవు నీతులన్
బలికెదువాఁడనే యయినఁ బ్రాజ్ఞవు ధీరవు నాదుతల్లితోఁ
దులయగుదానవౌట మదిఁదోఁచియె తోఁచకొ చెప్పఁబూనితిన్

అది యేదియన,

ఉ. అమితవిషాదభారమున నాత్మ గొఱంగిన భ్రూణహత్య దో
షము మెడకంటఁ జుట్టుకొను సంతతిఁ గాంచిన వెన్కఁ జావ నీ
యము కడుపారఁ గన్న శిశునార్తునిజేసి దొలంగెనంచు లో
కము నిను నిందసేయు నటు కావునఁ బ్రాణములన్ భరింపుమా.

ఇదియే నాప్రార్థనము. ప్రార్థనమాత్రమేకాదు. వరము సుమా !

సీత — నాయట్టిదానికిఁ జావుకూడానా ? అట్టిభాగ్యమా ?

లక్ష్మ —

సీ. న్యాయంబు సమని యన్యాయంబు పైనచ్చు వేళలఁ గనిపించు వేల్పులార
సకలకర్మములకున్ సాక్షులై నిజమున నాధారులైన చంద్రార్కులార
కనుఁగొన్నమాత్రనఁ గలుషంబులను బాపి భద్రాప్తిఁ గను మానివర్యులార
పరులబాధలఁ గాంచి పాపంగఁ దాపంబుఁ జెందు సత్కృపాసింధులార

తే. గీ. భర్త వెడఁబాపి మిన్నులు పడ్డచోట
నబల నీయమ్మ నిల్పిన హంతయంచు
నామనవిఁ ద్రోసివేయక నయము మీఱ
సాఁకుఁ డీరాముదేవి నంజలులొనర్తు.

సీ. జనకుని చేతులందునఁ బెరిఁగినకన్య శ్రీరామునురముపైఁ జెలఁగుధన్య
దశరథక్ష్మాజాని తలయూఁచిన పవిత్ర కౌసల్యమన్ననఁ గన్నకాంత.

మఱందుల బిడ్డల మాడ్కి మన్నించుమాత గురులందు సద్భక్తిఁ గూర్చు నెలఁత
ధాత్రిజనంబుల తలలోనినాలుక యఖిలగుణంబుల కాలయంబు

తే. గీ. నుండి యీసీత యీమె నే చూపుచేత
నరసెదరొ భారమంత మీయందుఁ బెట్టి
యరుగుచున్నాఁడ జంద్రార్కులార భూమి
పుష్కరములార దిశలార పుణ్యులార.

అమ్మా! పోయివచ్చెదను. శ్రీ రామసుందరపాదారవిందంబులను మాత్రము డెందంబున నేమఱకుము. (నిష్క్రమించును)

సీత—(తనలో) లక్ష్మణుఁడు పోవుచున్నాఁడు. ఇంక నాకు గతియేది? చేరఁగ నెవ్వరు? హా దైవమా!

ఉ. ఎక్కడికేగుదానఁ దెరువెయ్యదియో కనరాదు వాడి ముం
ళ్లకుడుగాఁగ గ్రుచ్చుకొనె నెంత తపింపఁగఁ జేయుచుండె నే
నక్కట యింక నొక్క యడుగైనఁ గదల్పఁగజాల నూరకే
నిక్కడఁ బొక్కుచున్న నను నేడ్వకు మంచను దిక్కులేదుగా.

నాకు నేనే ధైర్యమును జెప్పుకొని పోవలయును. ప్రకృతి జనకుండగు జనకుని కూఁతునై వనజాప్తవంశాభిరాముండగు రామునకు దేవినై నిజబలవశీకృత మహారథుండగు దశరథుని పెద్దకోడలనై కట్టకడకు నిక్కులేనిపక్షివలె నట్టడవిలోఁ జరింపనయ్యె. క్రూరసత్త్వారావంబులు కర్ణకఠోరంబులయి భయంకరములుగా నుండె. ఎక్కడఁ జూచిన నెక్కడ నొక్క మానవుండైనను గన్పింపఁడయ్యె. (పరికించి.)

ఉ. కన్నులు పచ్చనయ్యె నఱకాళ్లను బొబ్బలుపుట్టె దేహ మ
న్నన్న వడంకఁజొచ్చెఁ జెమటంతకు నంతకు హెచ్చె నేదియో
తెన్నుగనంగరాదకట దీనజనావన దానురాలి యీ
విన్నపమాలకించి గనవే దయసేయవె వేగ డాయవే.

నానాథునికే దయతప్పినప్పుడింక భగవానుని కెక్కడిదయ? పతి కాదనిన సతికి గతియెక్కడ? కావున నిత్తఱిని నాజీవితేశ్వరునే ధ్యానించెదఁగాక

రాముని దుష్టదానవవిరాముని సూర్యకులాబ్ధిపూర్ణిమా
సోముని నైజరూపజితసుందరకాముని సర్వసద్గుణ

స్తోముని భీషణాశుగనదోర్బలభీముని రాజరాజ న
త్రాముని భక్తహృత్కమలధామునిఁ గొల్చెద నిచ్చనిచ్చలున్.

నన్నుఁ బరిత్యజించిన ధవునకు నింక నెక్కడదయ? అయ్యో! ధవునకే కానప్పుడేల బ్రతుకవలయును? (గంగను జూచి) ఓ స్రోతస్వినీమతల్లీ! ఆశ్రితకల్పవల్లీ! తల్లీ! భాగీరథీ,

తే. గీ. భర్త నాఁ బాసి పడరానిపాటులొంది
యుగ్రవనమందు బ్రతుకంగ నోర్వఁగాన
నిండుఁ జాలిదియటన్న నెనరుమాని
కలుపుకొమ్మ నీలోన గంగాభవాని.

(పడఁబోయి సంశయించి) అయ్యో! గంగలోఁబడి చచ్చుటయెట్లు? నన్ను జావవలదనియుఁ జచ్చిన భ్రూణహత్యదోషంబు దొడరుననియు లక్ష్మణుఁడు చెప్పెను గదా! ఓ లక్ష్మణా! కట్టకడకు నాప్రాణంబులనైనఁ బోఁగొట్టుకొనవీలులేకుండఁ జేసితివా? ఇంక నేను బ్రతికి పూర్ణిమాసోముని బోలు జీవితేశ్వరు మోమును సకలపురంధ్రీజనశరణంబులగు మాయత్తగారి చరణంబులను గాంతునా? వారికిని నాకు నిన్నటితోడనే ఋణముడిగెనుగదా! ఇంక దేనిని బావుకొనందలంచి బ్రతుకవలయును? హా దైవమా! ఎక్కడకుఁబోవుదును? సంసారసముద్రతరణంబులును సమస్తవృజినహరణంబులును భక్తజనశరణంబులును నిఖిలభువనభరణంబులునైన నామనోహరు చరణంబులను సందర్శించుటకయోధ్యకేగవలయును. ఏగుటెట్లు? పురంబునను నడుగిడదగదనిగదా నాథుని శాసనంబు. కావున నక్కడకుఁబోరాదు. ఇంకె మెట్టినింటి ఋణము దీఱెనఁ బుట్టినింటికేగవలయును. (యోజించి) అదిమాత్రము తగునా?

మ. శుభకార్యంబులయందొ పండువులనో చుట్టాలు చందంబునన్
విభుతోఁ బుట్టినయింట నాల్గుదినముల్ పేరంటమున్ జేయుటొ
ప్ప భరంబా యటికాదు గాకయిపుడున్ బోవంగ మర్యాదయే
సభికుల్ మెత్తురె యంతకన్న నొకవైద్యంబున్నదే స్త్రీలకున్.

అందు నీకష్టదశయందు నేగుట బొత్తిగానే కూడదు. హా దైవమా,

ఉ. పుట్టినయట్టినేల నదిపోయినఁ బోవఁగనిమ్ము టెంచు నీ
చెట్టులఁ బట్టఁజేసె [illegible] జీవములన్నిపడక [illegible]
డొట్టును బట్టి [illegible] నొకయుగు [illegible]
పొట్టను జేతఁబుచ్చుకొని పోవుదు [illegible]

ఆఁడుదానికి మెట్టినయిల్లు పుట్టినయిల్లుగాక మఱియొక్క యిల్లుచేరఁదగునా? ఇంతకు నీయడవిని నతిక్రమించినపిదపఁగదా యెక్కడ నివసించునది యోజింపవలయును? దేనికైన దరియున్నదికాని నామనోవ్యథకుంబోలె నీయడవికి దరి గానరాకున్నది. ఏమహాత్ముండైన నీయవస్థకుం దోడుపడఁడయ్యె.

వాల్మీకి—(ప్రవేశించి) రామరామ.

సీత—ఈచెంత నెవ్వరో యొకమహానుభావుం డపరశివుండనన్నొప్పి రామనామస్మరణంబు సేయుచు వచ్చుచున్నాఁడు. వారినిడాసి నమస్కరించెదను. (చూచి) మునికులసార్వభౌమా! నిర్వ్యాజకారుణ్యసీమా,

ఉ. దేహము తాపమున్బొరయ దీనతనుంటిని బ్రద్దిఁగల్గ నే
యూహలు దక్కుచుంటి నెవరో ముదురో నను నంచునుంటి నీ
దాహము సైఁపకుంటి నమృతింబగు మీ వచనంబువింటి ను
త్సాహముఁగంటి నిత్తఱికి జన్మము ధన్యతఁగంటి మంటిఁగా.

వాల్మీ—అమ్మా! దీర్ఘసుమంగళీభవ సుపుత్రావాప్తిరస్తు.

ఉ. ఎయ్యదికాఁపురం బభిదయెయ్యది యెవ్వఁడునీదుభర్త నీ
వియ్యెడనొంటిరాఁగఁ గతమెయ్యది దుఃఖమునొందఁగారణం
బెయ్యది యిప్పుడిచ్చోటికి నేగుచునుంటి సవిస్తరంబుగాఁ
జయ్యనఁ దెల్పుమా మృదులసత్యవచోని జయప్రసిద్ధిగన్

సీత—సంయమీశ్వరా! నయవినయగుణజనకుండగు జనకునికూఁతుర్తను. చూర్ణీకృత ప్రత్యర్థిరథుండగు దశరథుని పెద్దకోడలను. భాస్కరవంశవార్ధిసోముండగు రాముని దేవిని. మనతేలిక యొక్క రేఁడు లంకలోనున్న నడంతిని గ్రహించినాఁడని పౌరులుదూఱ విని యోర్వఁజాలక వన్నీవనంబునకుంబంపె. రావణ మరణానంతరంబునఁ గష్టంబులన్నియుఁ దీరినవని సంతుష్టితో నుండ నట్టేటఁ బుట్టిమునిఁగినట్లు లీచుట్టుపట్టి యడవులలోఁబడి బడలి యడలవలసివచ్చె.

వాల్మీ—ఎంతకష్టమొందవైను? అయిన నేమి?

ఉ. దివులును జెందకమ్మ మది దీనత శోకిలకమ్మ ఎప్పుడే
దవు నది పొందకుండ వశమమ్మ వసుంధరజాత సీత యా
రవికులసింధుసోమునకు రామునకున్ దయపుట్టుదాఁక నా
భవనమునందు నుండుము భవజ్జనకుం డొకఁడే నొకండనే.

అమ్మా! నేను వాల్మీకిని. మాపర్ణశాలలో నుండినఁ దప్పుగాదు. కొలఁదికాలంబులో సుఖంబును గాంచెదవు.

సీత-ఉ. ఎట్టిదురంతకష్టముల నెప్పటికప్పుడు చిక్కుచుండినన్
బెట్టనికోట దానులకుఁ బెద్దలదీవనలాటచేత నే
నొట్టుగనొక్కవేళ సుఖమొందిననొందుదునేమొగాని నా
యట్టియభాగ్యతోడు సుఖమా గనుటా యిటులాయె దానికిన్.

వాల్మీ—అమ్మా! వినుము.

ఉ. వెన్నెలపోయి చీఁకటియు వెన్నెల చీఁకటిపోయివచ్చుఁ గా
కన్నడుఁ బీటఁ బెట్టుకొనియెందునుగాఁ పురముండ వట్టు లీ
వెన్నుమ కష్టసౌఖ్యముల నెందులకాగ్రహమిట్లువచ్చెనో
య[illegible]రమాలి కందులకె పాత్రమగున్ దయ కాలసంగతిన్

సీత—ముందు నాథునకాగ్రహముఁవచ్చునో, అనుగ్రహము వచ్చునో, ఇప్పుడేను బతివియోగదుఃఖకృశానుకీలలఁ జావకుండినంగదా వేనిసైననొందుట?

వాల్మీ—అమ్మా! శోకింపకుము.

చ. రవికులవర్ధనుల్ బలపరాక్రమరాజితు లస్త్రశస్త్ర మ
ర్మవిదులు యుద్ధధూర్వహులు మాన్యులు ధన్యులు సూనులిద్దఱు
ద్భవమయి నీమనోవ్యథను బాపెదరొందెదులోంటి సౌఖ్యముం
తవఱకుఁ గన్నులెఱ్ఱపడఁ దద్దయు నేడ్చిన లాభమున్నదే?

సీత—దండుగలో ధర్మమన్నట్టు లీనీచదశలో నిద్దఱుపుత్త్రులా? వారలసెట్టులోమగలను? విద్యలెట్లు వచ్చు? తండ్రికఱవైన బిడ్డలకుఁ జేయూఁతయేది?

వాల్మీ—అమ్మా! ఎంతవెఱ్ఱిదానవు? నేనుండ నీకు నొకింతయయినఁ గొఱంతయుండునే? వినుము,

క. వేదచతుష్టయము ధను
ర్వేదంబును జెప్పినీదు పృథుకుల విద్యా
వేదులఁ జేసెదఁ జేతో
మోదం బొదవంగ నీకు ముమ్మాటికిఁ జేన్.

కావున నీయుమ్మలిక మాని మా యుటజంబునకు రమ్ము. మునిసువాసినులచేత సపర్యలఁ జేయించెద. మీతండ్రియట్ల నరసెద. నీకేమితక్కువలేదు. ఎక్కుడు లోవంబు

జరగనేరదు రమ్మా. అర్ఘ్యమ్మగొమ్మా. మూఢులయినపౌరులు వాఁగిననేమి ? నీవిమల పాతివ్రత్యం బాయనలునిచే మున్ను గరతలామలకంబుగా వెల్లడికాలేదా? ఎదుటనుండుటచే మొగమోటంబునఁ బొగడదొడఁగుటకాదు. దానివలన నాకగు లాభమేమి ? పగవారికయినఁ దలయూఁపదగిన నడవడికగలదానవు. దొడ్డదానవు. రమ్మా. తల్లీ ! సతీమతల్లీ !

సీత— మీయాజ్ఞ యప్రతిహతమగుఁగాక. ఈకష్టకాలంబున నెచ్చటఁ దలదాఁచుకొందునాయని నెమకుచుండ నామీఁద నిర్హేతుకజాయమానకరుణాకటాక్షంబును బ్రసరింపఁజేసితిరి. మీకిదే పదివేలవందనంబులు. మీపర్ణశాలకు వచ్చెదను. పోవుదమా ?

వాల్మీ—మంచిది. పోవుదము. (నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.



శ్రీరస్తు.

కుశలవనాటకము.

తృతీయాంకము.

సభాభవనము.

(రాముఁడు, భరతుఁడు, శత్రుఘ్నుఁడు ప్రవేశించుచున్నారు.)

రాము-మ. కరిహర్యక్షతరక్షుసత్త్వముల రాకన్ జూచి యేమాడ్కి హృ
త్సరసీజాతమునందు భీతిలితివో చండాతపంబందు నే
కరణిన్ సోలితివో బుభుక్షఁ దృషనుగ్గాంక్షించి యెల్లేడ్పుతో
వరుఁడే మూలముగాసికించు నను నేపల్కొంటివో మైథిలీ.

హా సీతా ! సుగుణసమేతా ! నామూలమున నెట్టియిడుమలఁ బడుచుంటివి ?

ఉ. అడవుల నన్నిటిన్వ్రుసనారసియారసి పొందినట్టి సం
కటములు నిన్న మొన్నఁగద కర్మవిపాకము చేతఁదీరె నీ
కిట సుఖమొందవచ్చునని యేమియొ యేమియొ యెంచుచుండఁగాఁ
గటకట క్రమ్మఱన్ గటికికాననమయ్యెనె పుట్టినిల్లుగాన్.

చ. ఖలుఁడగు మానవుండు నిషుగాఱులు పేలినయంతనమ్మి నేఁ
జలమునుబూని నిన్విడి విచారమునొందితిఁ జీకు రత్నమున్
శిలయనియంత ఛాత్రి తనచేతులమీఁదుగ వీడి యావలన్
వలవల యేడ్చునట్లు జనవంద్యచరిత్ర సతీ యయోనిజా.

హా జానకీ ! ఈ రాముని విడిచిపోతివా ?

చ. ఎవ్వరిఁజేరువాఢ గతిరాయ్యది దుఃఖకృశానునార్పవా
రెవ్వరు నామనం బెటిఁ యెప్పుడు నీడవలెన్ జరింపవా

రెవ్వరు మామమోముఁగనుటెట్టులు ప్రాణములుండుటెట్లు నా
యివ్వగపేడ మేరగలదే యొకనాఁటికినైన మానినీ

భర—అన్నయ్యా ! శోకింపకుము.

ఉ. వెన్నుఁడవీవు నిన్నెపుడు వీడకనీడను బోలెనుండు సం
పన్నతలక్ష్మిసీత యనపాయిని గాకటకేగెనయ్య నీ
కన్న నెఱుంగఁ బెద్దలమె యన్నియెఱింగిననీవె ఖేదమున్
గన్న మఱుంగువారలకు గాదిలితమ్ములకేది దిక్కుకన్.

శత్రు—అగ్రజా ! ఈగతజలసేతుబంధనమేల ?

చ. అవనిజలాగ్నిమారుతవియత్తులు మీరయి యుంట సర్వము
ద్భవమయి వృద్ధిఁబొంది తుదఁద్వత్పదమందె లయించుఁగాన మి
మ్మవనిజ పాసియున్నదన నచ్చెరువయ్యెడిఁ బాయుటెట్లు మి
మ్మువిడిచి వేఱులేదని యమోఘముగా బుధులెల్ల బల్కుటన్.

లక్ష్మ—(ప్రవేశించి తనలో) అన్నగారు సీతావియోగంబున విలపించుచుండ భరత శత్రుఘ్ను లూఱడింపుచున్నటులున్నది. నేను వారిని సమీపించెదను. అయ్యో ?

ఉ. ఎట్టులరాముఁ జూచెద మఱెట్టుల శూలము గ్రుచ్చినట్లు మీ
పట్టపుదేవి నట్టడవి పాలొనరించితి నందు నన్ను ను
న్నట్టుగ నక్కడే కటకటాయని కూలఁడె శూల లెమ్మటం
జెట్టులఁ జేవఁదీతు వగపేదు తెఱంగు నెఱుంగు టెట్టులో.

గుడిమ్రింగినవానికి గుడిలోనిలింగంబు వడియమన్నట్లు సీతామహాదేవిని ఘోరారణ్యంబున డించిన నాకు నిదియిట్టులనిచెప్పుట యొక్కలెక్కా ? (ప్రకాశముగా) అగ్రజా ! నీతిఁబాసి లోకమాతయగు సీతను భీషణకాననంబున నొంటిగా డించివచ్చిన పరమకిరాతుండిదే నమస్కరింపుచున్నాఁడు.

రాము—తమ్ముఁడా ! అన్యాయంబుగా నీవు నిందించుకొనెదవేల ? కుడిచికూర్చుండనేల చేతులార నేనే చేసికొంటిని. నేను సీతకు యతినిగాక పతినా ? ఎన్నిజన్మంబులకయిన నాకిదియేచాలు. హా సీతా ! భువనపూతా !

సీ. శార్దూలసింహానిస్వనము లాకర్ణించి దిగులొంది యెట్టు భీతిల్లినావొ
కఠినతరగ్రావకంటకాధ్వములందు నెట్టుల నడుగులు పెట్టినావొ

యాఁకలిదప్పులనంది శీతాతపంబులయందు నెబ్భంగిఁ బొక్కి, నావొ
హా రామ హా రామ యంచు నన్గూర్చి యహర్నిశ లేరీతి నడలినావొ

గీ. యక్కటా నీవట్టికష్టంబు లనుభవింపు
చుంటనన్నృతంబు ద్రావిన నురగవిషము
నోజనుండెడి నాకీవులేకున్న నాఁడు
సూడు భోగంబురోగంబు నోటు చేటు.

సీ. వ్యాఘ్రేభహర్యక్షభయదమారణ్యంబు లారామపట్టులా యతివనీకుఁ
గంటకపాషాణకలితావనీతలం బను వైనసెజ్జయా యబలనీకుఁ
గ్రూరనక్రవ్యాళఘోరహ్రదంబులు జలకంపుఁగొలఁకులా చాననీకుఁ
గర్ణకఠోరసృగాలారవంబులు శ్రావ్యతూర్యంబులా రమణినీకుఁ

గీ. గందమూలఫలాదులా కంటికోదవు
మధురతరపదార్థంబులా మగువనీకు
నకట యెంతెంతకష్టంబులనుభవింపు
చున్నదాన వీదురదృష్టి నువిదవాట.

లక్ష్మ—అగ్రజా! శాంతింపుఁడు.

భర—అన్నయ్యా! చింతింపకుఁడు ఊరడిల్లుఁడు.

రాము—గీ. రామ రామయం చశ్రుపుల్ రాల్ప నేను
రామరామయం చశ్రుపుల్ రాల్చుచుంటె
పతిపదంబును బాసియుఁ బతిపదంబుఁ
బాయకుంటివా నీదు సద్భావమదు.

ఉ. ఎన్నివిధంబులెట్టులెటులెంచిన నీమొగమందు లెక్కకే
నెన్నఁడు నోగుణగీత యొకయింతయు నొక్కటియైన కేదబు
చెన్నుచుమంత నట్టడవియే గృహమయ్యె నిదేమిపాప మా
చెన్నఁటిపాడుబ్రహ్మ తనచేతులతోడ లిఖించె నెందునో.

శత్రు—అగ్రజాతా ! సర్వము నెఱింగిన మీరేల యిట్లజ్ఞానంబువం బడియెదరు ? ప్రాణికి సుఖదుఃఖంబులు నైసర్గికంబులుగదా !

ఉ. కాముని గెల్చియున్న శశికుట్టలు శూన్యము కష్టములన్నబోఁ
గోముపులికి రెండున గూడిన వ్యాధులు పిల్చిపిప్పిగా

నూడుచు నొక్కఁడొక్కఁడికి నొక్కొకతీరగు బాధ యుండు నే
గోడునులేనివాఁడు శతకోటికి నొక్కఁడులేఁడు దేవుఁడే.

భర—జ్ఞానస్వరూపులును ముక్తిప్రదులునగు మీ రెఱుంగనిదేది
ఆ. వె. జలధరాంతరమగు చంచలాలతలైన
సకలమైననీరులు శ్వసనచలిత
వారిజాతపత్రవిశీకరములైన
జీవితంబు లెందు స్థిరములౌనె.

శత్రు- తే.గీ. ఎచటనుండియో కాష్ఠంబు లేటఁ గొట్టు
కొనుచువచ్చి మధ్యఁ గలిసి చనుచుఁ దుదకు
దేనియంత నదియె పోవు దీనికిట్లు
వగవనేటికి నీవంటివాఁడ వనఘ !

రాము—తమ్ములారా ! మీమాటలు నాచెవిని జొరకున్నవి. లక్ష్మణా !
ఉ. నందన సోదరా జనక నాథ యయోయనుచెంద టెందటో
కొందలమంద రక్కసులకొంపలు కూఁకటివేళ్ళతోడ నీ
సుందరిఁగూర్చి కూల్చితిమి సుమ్మను జన్మమ్మఁడ యేమిగంటి నే
మందును మందభాగ్యులకు నబ్బవు సౌఖ్యములెన్ని చేసినన్
హాసీతా ! వనితాజనతావిఖ్యాతా !

చ. తనయులఁగాంచి యీకులము దామరతంపరఁ జేతువంచు నా
వనమును బెద్దఁజేసికొన నాగ్రహచారముచేత నీవు కా
ననమున నుండఁగావలసెనా ! యకటా ! మహిళాలలామ ! స
ద్వినుతచరిత్ర ! యట్టిచెడువేళను గర్భము దాపరించెనో.

చ. ఎలమిని నీదు కెంబెదవి యిచ్చియు నియ్యనియట్టులుంట హృ
జ్జలజము యొక్కొ కక్కటితి జబ్బుగఁ గాఁగిలిఁగొంట నర్మపుం
బలుకులు తొంటిచందమునఁ బల్కకముగ్ధగనుంట యాదిగాఁ
దలిపెను నాకు నీబుణము దీఱుచునుం డెనటంచు మైథిలీ.

క్ష్మ—అన్నయ్యా ! తొరడిల్లుఁడు. మించినపనికి వగచిన నేమిలాభము ?
ఉ. తల్లియుఁ దండ్రియున్ సుతులు దారయుఁ జుట్టలు మిత్రులంచుఁ జా
ముల్లమునందు నెంచి కడు నుబ్బుదు రుత్తరమందు నెవ్వరో

తొల్లిట నెవ్వరో యెవరిదో ప్రవమ నెవ్వరు చూచినార లీ
యెల్లశరీరధారులకు నెవ్వరికెవ్వరు వారె వారికిన్.

రామ—లక్ష్మణా !
ఉ. పుట్టినయట్టివంగస మెు పూజ్యము మెట్టినయట్టిగేహ మెు యి
ట్టిట్టనరానియట్టిది యహీనగుణంబులొ వానియంతనే
పుట్టువుతోడఁబుట్టినవి హా మనజానకి కోరితమ్ముఁడా
యట్టిపసంతి నాకునిఁక నబ్బదు జన్మములెన్నియెత్తినన్.

లక్ష్మ—రవికులదీపా !
ఉ. హారములేదటంచొ తనయాలికి సంతతి కంబరాది సం
భారములేదటంచొ కడుభాగ్యము భోగ్యములేదటంచొ మా
వారలు చచ్చిరంచొ పెనుబాములఁ జిక్కుచునుంద్రి గాన సం
సారముగన్నవారికి విచారము గాక సౌఖ్య మున్నదే.

భర—జననమరణంబులు వియోగసంయోగంబులు సుఖదుఃఖంబులు జీవులకు స్వాభావికంబులని మీ బోఁటిప్రాజ్ఞులే వచియింతురు. తెలుపఁదగినది యేమియున్నది

శత్రు—నీవు సత్యజ్ఞానానంద స్వరూపపరబ్రహ్మవు. సీత బ్రహ్మవిద్య. లోకంబు నీస్వరూపంబు నిన్నునమ్మిన మహానుభావులె పుత్త్రమిత్త్రకళత్రంబులయందు రక్తికలిగి భక్తిముక్తిచేత ముక్తులయ్యెదరు.

రాము-ఉ. అంబుజనేత్రిలేని సమయంబున ఖాద్యపుభూతాదిసంయుతా
న్నంబు విషంబు గేహము వనంబు వినూతనరత్నహారసం
ఘంబు బసమానభారదము కాంతలకాంత విరాజమాన త
ల్పంబు కఠోరభూధరము వాసరమో మఱి బ్రహ్మకల్పమున్.

ఆ. వె. లేకలేకతాల్చె లేమగర్భంబు నె
నట్టిదాని నడవి కంపినాఁడ
నెన్నిజన్మములకు నిదెచాలుఁ జూచి చూ
చి యొనరించియుంటఁ జేతులార.

దీనిచేతనే వియోగంబునకన్న వేయియంత లడలుచున్నాఁడ. సీతను దీసికొని వచ్చిన పవవాదము ధరింపఁజాల. తీసికొనిరాకున్నఁ బాపంబు తప్పదు.

లక్ష్మ—అగ్నిజాతా ! వివేకపవిత్రా !

ఉ. కడచినదానికిన్వగవఁ గార్యముకల్గునె చిత్తశాంతి యే
ర్పడ హయమేధయాగము నవారణవిక్రమ లీలఁజేసి వం
గడమునకున్ యశంబు కలకాలముగూర్పుము భూతశ్రుతియున్
వడయును దాన నీవ తగువాఁడవు దీని నొనర్పు మగ్రజా.

రాము—తమ్ముఁడా! చక్కఁగా జ్ఞప్తికిఁదెచ్చితివి. రావణ సంహారానంతరంబున
నుండియున్న యీమనోరథంబున కెప్పటికప్పు డంతరాయంబులు కలుగుచున్నవి.
ఇప్పుడైన మేల్కొని చేయుట సమంజసము. సర్వపాపక్షయకరంబయిన యశ్వమే
ధంబు దుస్సాధ్యంబు. తద్విధానంబును బోధించుటకు మునికులవరిష్ఠుండగు వసిష్ఠ
మహామునిచంద్రుండు వచ్చిన బాగుగానుండును.

సి—(ప్రవేశించి) ఓహో! నేను రాకమునుపే నన్నుఁ దలంచుచున్నారు. ఇదిగదా
మంచితరుణము. వీరిని సమీపించెదనుగాక.

. ల. భ. శ. మునీంద్రా! వందనములు.

—శుభంబు కలుగుఁగాక.

ము—ఈయున్నతాసనంబు నలంకరింపుఁడు.

—మంచిది (కూర్చుండును)

ము—మౌనిచంద్రమా! దశకంధర సంహారసంజనిత బ్రహ్మహత్యాఘవిచ్ఛేదంబు
నకును సీతావియోగ ఖేదోపశమనంబునకును నొక్క తురంగమేధంబు సేయ సం
కట్టితి. తద్విధానంబు నెఱిఁగించి నాజన్మంబునకు సార్థకంబును గల్పింపుఁడు.

—(ప్రవేశించి) ప్రభూ! నారదవిశ్వామిత్రమహర్షులు తమదర్శన మభిలషించి
ద్వారంబుకడ నున్నారు.

ము—వారు మహనీయులు. నిరాతంకంబుగా లోనికి రానిమ్ము. (తనలో) వశిష్ఠ
మహర్షి యిక్కడనున్నాఁడని కాఁబోలు. నారదుఁడు విశ్వామిత్రుని దీసికొనివచ్చి
నాఁడు? ఈవసిష్ఠ విశ్వామిత్రులకుఁ గలహము రాక యెవరితావులకు వారు పో
యిన పిదప నేఁడు సుదినమని చెప్పవలయును.

నా—(ప్రవేశింతురు)

—(లేచి) మునీంద్రులారా? నమస్కారములు. ఈపీఠంబుల నలంకరింపుఁడు.

—సామ్రాజ్యప్రాప్తిరస్తు. (కూర్చుండుదురు)

రామా! నన్నశ్వమేధవిధానంబుగదా యడిగితివి. వినుము. [illegible]
బును శోణశిరోధియు శ్యామకర్ణంబులును సువర్ణచ్ఛాయం దనరు దీర్ఘపుచ్ఛం

బును గల వాజిసవన దీక్షవహించి నవరత్నగంధమాల్య మృగమదాదులచే నర్పించి
విజయసూచకపట్టంబు నలికభాగంబునం గట్టించి భూచక్రంబెల్లఁ దిరుగఁబంపవలయును.
[illegible]క్షీయాశ్వంబును రక్షింప నవక్రపరాక్రమక్రమధురంధరులను బంపవలయును.
సద్వంశసంభవులును సత్కర్మానుష్ఠాన పరాయణులును నగు సహస్రబాడబులు
ఋత్విజులు వరణీయులు కావలయును. వారి కొక్కొక్కరికి నొక్కొక్క వార
ణంబును నొక్కొక్క స్యందనమును సహస్రసైంధవంబులను సహస్రక్షీరప్రద
గోవులను వేయిబారువుల మహారజతంబును నల్తుము మౌక్తికంబులను భటచతుష్ట
యంబును గానుకగా నొసంగవలయును. సర్వసర్వంసహాచక్రంబు నవక్రంబుగాఁ
దిరుగఁబంపిన తురగము పరులచేఁ బట్టుబడినఁ గ్రతుభంగమగును.

విశ్వా—(తనలో) ఈవసిష్ఠుండు పురోహితుండగుటచే నేదియోచెప్పి విత్తమార్జింప
నున్నాఁడు. నేనడ్డదిడ్డంబులాడి వీని యాశాభంగంబు గావించెదను. (ప్రకాశ
ముగా) పురోహితశ్రేష్ఠా! వసిష్ఠా! సతులే సద్గతులకుఁ గారణభూతలనియు
నతిథిపితృదేవతాతర్పణంబులును యశోభోగారోగ్య సౌభాగ్యంబులును వారివలన
నే కలుగుచున్నవనియును నీకుఁదెలియునా?

వసి—నీతోఁ దెలియుననేమి? తెలియదననేమి? కోసము ముందుపుట్టి తరువాత
బుట్టిన నీతో మాకధిక ప్రసంగమేల?

విశ్వా—పాపభూయిష్ఠా! వసిష్ఠా! తెలియదనిచెప్పవు. తెలియనిసంగతి తెలిసిన
వానివలెనటించుచు లేనిపోనికవచంబు పయినవేసికొని తగుదునని తలయూఁచెదవేల?
తెలిసినచో నపత్నీకునిచేత మఖంబుసేయింపసమకట్టెదవా? అగ్నిహోత్రాధికా
రంబులు సతులులేక వచ్చునా? ఎవరున్ననేమి? లేకున్ననేమి? ఏదోయొకవిధ
ముగా నీపురోహితపుఁగట్నమ్ము ముట్టినం జాలు. నీనూఱుగురుబిడ్డలను జంపితిని
గదా! ఇంక నెవరికొఱకయి యీబూటకంబులుమాటుమాటునాబన్ని సొమ్ములా
గెదవు? ఛీ! నీ మొగంబు చూడరాదు. సభ్యులారా! ఈవసిష్ఠమత్తగజం బీ
విశ్వామిత్రసింహం బుండుటచే నిట్లుండెఁగాని లేకున్న విచ్చలవిడిగాఁ దిరుగదా?
ఆఁప నెవ్వరివశము?

నార—(తనలో) నేనిత్తఱి వసిష్ఠవిశ్వామిత్రులకుఁ గలహంబుఁ గల్పించెద. లేకున్న
నీదినము లంఘనము. (ప్రకాశముగా) సీతలేకుండ సత్రంబుప్రక్రమింపరాదు. ధర్మ
మునకేమి? ఏదియో గత్యంతరము కల్పింపవచ్చును గాని జనకమహారాజుతోఁ జెప్పి
సీత నీరామునకిప్పించినవాఁడగుటచే విశ్వామిత్రుండు సీతాపక్షపాసక్తంబునకుఁ

గరిటఁబడి పెట్టుచు జనకుని నింకనే మొగముతోఁ జూతునాయని చాటుచాటున దిరుగుచున్నాఁడు. సీత లేకుండ జన్నంబు సేయుట మాబోఁట్లకే విచారకరము గానుండ నీవిశ్వామిత్రున కంతంతమాత్రపుఁ గష్టములోనిది కాదని వేఱె చెప్పవలయునా? గొప్పకష్టమే.

రాము — ఏమి కలహభోజనా! విశ్వామిత్రక్రోధానలంబును సమయోచితవచనేంధనంబులచేతఁ బ్రజ్వలింపఁజేయుచుంటివా? మహానుభావా! మైత్రిగలట్టివారికే చుక్కయెదురుచేయు నీయట్టివాఁడు సహజవైరుల నేమిచేయుఁడు? కుప్పిగంతులు వేయించిన వేయింతురు. దయచేసి తాము మౌనముద్రను ధరింపుఁడు. అది యేమాకుఁబదివేలు.

వసి — విశ్వామిత్రా విశ్వామిత్రా! బాలలు చాఁపఁగలుగుదురనియుఁ బెద్దగొంతు పెట్టుకొనియఱవఁగలననియు నిక్క మిన్నుమన్ను నుంగానక కంఠశోషను జేసికొనెదవేల. సమంకోదకంబును పానంబు సేసి శాలూరంబు బెకబెకమని నట్లు దివ్యామృతరసము నాస్వాదించియుఁ బికమనదని నీకుఁ దెలియునా? అష్టాపదరూపంబున నవనిజను గల్పించి యపత్నీకత కొంతలేక జన్నంబు సేయును. ఇందాక్షేపణ మేమున్నది?

విశ్వా — (నవ్వి) భూమత కాముప్పరు సతులే పురుడు కారన్నప్పుడొక్క ప్రతిమయగునా? ఎట్టియోజన చేసితివి? నీ తెలివికిఁ గడుసంతసించితి. సీతవచ్చినంగాని యీ యాగంబు సమాప్తినొందదని ఘంటాపదంబుగాఁ జెప్పుచున్నాఁడ. నీమనోగర్వ మడంప నేనేదియయినఁ జేయఁగలను గాని యీ రామచంద్రుఁడు మత్ప్రసన్నతఁ గతకుండగుటచే నుపేక్షించితి. దుర్మతీ! నీ మొగంబును జూచినఁ బంచమహాపాతకంబులు మెడఁబడుఁ జుట్టుకొనును. కావున నేను బోయెదను. మంత్రమని యంత్రమని తంత్రమని నీపాటు నీవు పడుము. (నిష్క్రమించును.)

వసి — రామా! ఈయమితకోపితోఁ బనియేమి? మీకిష్టఫలంబు సమకూరును. సవనంబున కారంభింపుఁడు.

నార — రఘుకులసార్వభౌమా! రామా!

తే. గీ. మూఁడుమూర్తులొయన నొప్పి మూఁడుగుణము
లొయనఁగఁ జెల్లి నీభ్రాత లుందు రతుల
బలపరాక్రమోపేతు లుజ్జ్వలదుపర్భ
వనిభ శీలురు నీయాజ్ఞ ననుసరించి.

కావున సర్వవిధంబుల సమర్థుండవు. క్రతుదీక్షఁ బూనుము.

రాము — చిత్తము. తమబోఁటి మహాత్ములుండ మాకేమికొఱంత? సవనాశ్వంబువెంట శత్రుఘ్నుని బంధువులను బిలుచుటకు భరతుని జనకమహారాజు నాహ్వానింపలక్ష్మణునిఁ బంపించెదను.

వసి — నార — మంచిది. అట్లనే చేయుము.

రాము — పరదర్పఘ్నా! శత్రుఘ్నా! నీవు జన్నంబు తత్తడివెంట నరుగుము.

శత్రు — చిత్తము.

రాము — అనుఁగుఁదమ్ముఁడా!

ఉ. పగ్గె నిరంకుశంబనుచు వారిని వీరిని జంపకయ్య రా
యొగ్గొనరింపకయ్య యెవరేని నెదిర్చినఁ విల్లుద్రుంపనో
పగ్గముఁ ద్రెంపనో రథము పాడుగనో కను మందలీల్ల నే
లగ్గను బొందు భూధవుఁడు లంకనొనర్చితి మట్లుచాలదే.

చ. కడ...లమున్న వారమని గర్వమున న్గనుపడ్డవారలన్
గెడుపుచు వారిభామినులు ఖేదము నొందఁగ సొమ్ములాగఁగాఁ
గొడుకుల కొమ్మలా యెవరికోసము దుష్కృతమున్ గడింప నే
గడఁగుదు జన్మజన్మములఁ గాటియ వెట్టదె కర్మమెన్నఁగన్.

చ. ఎడతెగనట్టిబత్తి నెపుడీశ్వరుఁగొల్చిన భక్తి కంథకున్
గెడపుటఁ బూఁతవర్తన సఖి న్వనిబంపుట బిట్టుపాప మే
ర్పడెనని దానిఁబాయఁగదలా తలయూఁచితి నెట్టులెట్టొ త
త్తడిసవనంబు సేయుటకుఁ దమ్ముఁడ గాకిఁక నాకు నేటికిన్.

క్షత్రియులందఱికి నావచనంబులుగా నిట్లు మనవి చేయుము.

ఉ. వెచ్చిన బ్రహ్మహత్య యెడఁబాయఁగ యాగము సేయనుంటి మా
కెచ్చునకేమిగాదు మిముసెల్లర గెల్పు శలంపుగాదు మీ
యిచ్చ దురాగ్రహంపడకుఁడీ దయసేయుఁడి యధ్వరక్రియల్
మెచ్చుగఁ జూడుఁడీ యిదియ మీకును మాకు శుభంబు క్షత్రియుల్.

శత్రు — చిత్తము. మీయాజ్ఞాప్రకారంబుననే మెలంగెద. (నిష్క్రమించును)

రాము — నిరంతరామోదనిరతా! భరతా! నీవేగి చుట్టంబుల నందఱిని బిలుచుకొని రావలయును. వారితో నాప్రార్థనగా నిట్లు నివేదింపుము.

ఉ. బంధువులార మాయెడఁ గృపారసమూనుచు నధ్వరంబు ని
ర్బంధముగా నొనర్పఁడు భరంబును మీతలలందుఁ బెట్టి యు...

బంధుఁడు పేరుమాత్రమునఁ బైవయి నుండెడు మంచిచెడ్డ లీ
రంగులు పంచుకొండు భవదాగమమే పదివేలు వీనికిన్

భర—చిత్తము. అట్లులనే పిలుచుకొనివచ్చెద. (నిష్క్రమించును.)

రాము—సుమిత్రా ప్రథమతనూజా! లక్ష్మణా! జనకమహారాజుగారిని నీవుతోడ్కొని రావలయును. వారికి నీవు నామాటుగా నమస్కరించి చేతులు జోడించుకొని ఇట్లు నివేదింపుము,

శా. కూఁతున్గానకుఁ ద్రోలినట్టి జడుఁడీ క్రూరాత్ముఁ డేమోముతో
నీతింబాయుచుఁ దమ్ము నంపెననుచున్ నిందింపకయ్యా భవ
చ్చేతోవీధి నగోచరంబె యిఁక మాసేమంపు భారంబా రయే
రీతిన్ దప్పదు తండ్రి చూపిచనె మీరేదిక్కు మాకంచిలన్.

ఉ. బిడ్డయి లేనికాలమున విందులకెట్టుల వత్తుమంచు మీ
రడ్డముఁ జెప్పబోకుఁడు త్వదాత్మజయుండిన నేగుదెంచు లే
బిడ్డ వమానుషేనపుడు పిల్వ నెయక్కరలేదు చేతులన్
గడ్డముఁ బుచ్చుకొందు మతికాళ్ళపయింబడు వాఁడ దాసుఁడన్.

లక్ష్మ—చిత్తము. నాశక్తికొలఁది బతిమాలి తీసికొనివచ్చెద.

(నిష్క్రమించుచున్నాఁడు)

రాము—మునులారా! సవనశాలకరుగుదమా?

సి—నార—మంచిది. అందఱమేగుదము. (అందరు నిష్క్రమింతురు.)

ఇది తృతీయాంకము.

శ్రీరస్తు.

కుశలవనాటకము.

చతుర్థాంకము.

పర్ణశాల

సీత—(ప్రవేశించి) కుశుఁడు భోజనము చేసిపోయెను. లవుఁడింకను రాఁడయ్యె.

చ. నిరతము పొద్దుపొద్దునను నిద్దురకన్నుల బువ్వయంచు నా
సరసకుఁ జేరు బాలుఁడు త్వపాంపతి మింటికి మధ్య నిల్చినన్
శరణముఁ జేరఁడయ్యె మతిజాలిని బొందెడు హేతువేదియో
యరయఁగరాదె భద్రమె కదా గుణభూషణ దీనపోషణా.

అబ్బ! లవుఁడెప్పుడేదియో యొకదుడుకుపనినిఁ జేయుచు నేయుండును. కొట్టి పనీడు తప్పిపోయినది. కన్నుల బెదరించినను బెదరఁడు.

సీ. తాతగడ్డములాగి దండ మొక్కఁడదాఁచి కొంటెపనులుచేసి కొన్నినాళ్లు
ఈడువారలఁగొట్టి యెన్నెన్నొ తగవులన్ గొంపమీఁదికిఁ దెచ్చి కొన్నినాళ్ళు
చదువన్న మాత్రాన సద్మంబునుంబాసి కూఁటికైనను రాక కొన్నినాళ్ళు
శస్త్రాస్త్రవిద్యలన్ సామర్థ్యమును బొంది ఘోరలీలలు చేసి కొన్నినాళ్ళు
తే. గీ. నన్ను లవుఁడేడిపింపుచున్నాఁడు గడియ
యేనిఁ గాలు సేతులు రెండు నెప్వ డూర
కుండ వెందుఁబోయిన నేదియో యొకండు
నెత్తిమీఁదికిఁ గొనిరాని నేఁడలేదు.

ఈదినంబున నేది తెచ్చిపెట్టునో తెలియదు. కాలిచప్పుడు వినవచ్చుచున్నది. ఎవరో? మా చిన్నపట్టి లవకుమారుండేనా?

విమి—(ప్రవేశించి) అమ్మా! నేను విమిని మునితనయుండను.

సీత—తండ్రి! నీవు మాలవుని జూచి నేమైన నెఱుఁగుదువా?

నిమి—తల్లీ! మీ లవుండును గతిపయఋషిదారకులును నేనును సర్వర్తుకుసుమ ఫల విరాజితపాదపోపేతంబగు నొక్క వనంబునకరిగి యచ్చటఁ బచ్చికపట్టుల ముచ్చట దీరనాడుకొని వసుధారుహంబుల నెక్కి పర్ణంబులను గోసి దేవపూజార్థంబు సుమంబులను సంగ్రహించి వచ్చుచుంటిమి. అప్పుడా బాటనొక్క చోటఁ దారహారహీర నీహారపటీరడిండీరంబులం బోలిన మేనును బద్మరాగ ప్రవాళంబులం బోలిన శిరోధియు సువర్ణవింజామరలం బోలిన దీర్ఘపుచ్ఛంబును నింద్రనీలంబులం బోలిన కర్ణంబులును గలిగి యుచ్చైశ్శ్రవంబును ధిక్కరించు నొక్క తురంగం బంతరంగం బుప్పొంగఁ బురోభాగంబునఁ గాన్పించెను.

సీత—మీరుగాని మా చిన్నవాఁడుగాని దానిజోలికిఁ బోవలేదుగదా!

నిమి—తల్లీ! సమాహితచిత్తవై యాలకింపుము. అట్టులఁ గన్పట్టుటఁ బోడఁగట్టినఘోటకాలికపట్టికం గట్టియున్న యా పాపదపట్టంబున నొక బిరుదపద్యంబుకూడ కన్పట్టె.

సీత—తరువాత!

నిమి—ఆబిరుదపద్యంబు లవకుమారుండు పాఠంబుగాఁ జదివి ప్రళయకాల మహాకాలు నింబోలె మండిపడిరి.

సీత—అట్లు మండిపడుటకుఁ గారణమేమి? అందేమి వ్రాయఁబడెను?

నిమి—ఎవరో వీరసువు సూనుఁడఁట. అతఁడు విడిచిన క్రతుతురంగంబఁట. శూరులేరైన నున్నఁ బట్టుఁడని వ్రాసియుండెనఁట.

సీత—ఆ వ్రాఁత కేబుడుతనికిఁ గినుకయేల?

నిమి—ఏమిచెప్పుదును? మా మాతయగు సీతాదేవియుండ వీనితల్లి వీరసువెట్లగును? అంతియేగాక శూరులేరైన నున్నఁ బట్టుఁడనికదా వ్రాయఁబడినది. నేను శూరుండనుగానా? నేనుబట్టి కట్టివేయుటకు నేమియభ్యంతరమున్నదని సంతోషంబునఁ దన యుత్తరీయం బాగుఱ్ఱంబు కంఠంబునకు వేసి గట్టిగబిగించి చేరువనున్న యొక వృక్షంబునకుఁ గట్టెను.

సీత—ఇట్టి యకార్యము కూడదని మీరైన నివారింపకపోయితిరా?

నిమి—మేము మాత్రమూరకుంటిమా? బల్లిదులగు వగతురతోడఁ బగనూనుట యడవుల వెంబడి బడుగులమగు మనకుఁ బనియేమి? నీ వాని తత్తడి నిత్తటి నే వదలిపెట్టుము. లేనిచో దానియధిపతిచేత మనకెదరు వోడుదుమని శిక్షింపనలేక పలుమాఱులు బోధించితిమి.

సీత—అట్లు బోధించిన వినలేదా?

నిమి—ఏల వినును? జ్వరపీడితునకుఁ బంచదారఁబోలె మా బోధనలు రుచింపకపోవుటచేతఁ గృతఘ్నునకొనరించిన యుపకృతులం బోలె నిరర్థకంబులయ్యె. మా శాంత స్వభావంబును గనజాలక పిఱికివారినిగా భావించి "యో నిరాహారిమడుగులారా! మీ స్వాంతంబులనావంతయేనియు వంతనొందకుఁడు. వాల్మీకిమహాముని ప్రసాదాసాదిత వీరమహేశ్వర మంత్రప్రభావంబున మనకుఁ జతుర్దశ భువనంబులయందు నజేయంబెయ్యది. అలభ్యంబెయ్యది" యనుచు నుల్లంఘించెను.

సీత—(ఆతురముతో) తరువాత నేమిజరిగెను?

నిమి—తరువాతనో తల్లీ! శత్రుఘ్నుండో యన నొక్క భూపాలుండు శాత్రవజలద జంఝూప్రభంజనులగు సైనికులతోడను రథగజాశ్వ పదాతిబలంబులతోడను నరుదెంచెను. అప్పు డొక్క దండనాయకుఁడు "మా సార్వభౌము జన్నంబుతత్తడి నీ తరువునకుం గట్టినదుండగీఁడెవం" డన నంత లవుండు దండతాడిత భుజంగంబువగిది మండిపడి "యోరీ మూఢా! రూక్షేక్షణవీక్షామాత్ర వలాయిత విపక్షపక్షుండగు లవుండ. నేన భవద్రాజయాజ్ఞీయాశ్వం బీచెట్టునకుం గట్టితి. శూరులున్న బట్టుఁడని వ్రాసియుండెనుగదా! శూరుండనో భీరుండనో? ఇంచుకకాలంబు పోరంబోరిన మదీయ నిశితాశుగంబులె చెప్పెడి" నని స్పష్టంబుగఁ బల్కెను.

సీత—(తనలో) తండ్రీ! లవా! నీకీ బలవద్విరోధమేటికి? నీ ప్రాయమెంత. అందిప్పుడున్న యునికి యెట్టిది? నోటికివచ్చినట్టులన్నను క్షేమచేనిగమాగమపారవిలోకియగు వాల్మీకి యూరకుండెనుగాని యొరులు సైఁచెదరా? (ప్రకాశముగా) మునికుమారా! పదంపడి.

నిమి—పదంపడి నో మాతా! ఆపలుకులు వీనులకు ములుకులవలెఁ దోఁప సేనాని ప్రళయకాలరుద్రుని నాలోకానలంబున లోకంబులు భస్మీభూతంబు సేయు నురిభంగి నుగ్రుండయ్యె నర్భకుండని యంతలోఁ గరుణాస్వాంతుండై "బాలకా! యేల యూరలఁ గయ్యంబునకుఁ గాలుద్రవ్వెదవు? పొగరున మిగిలి తగరు నగముఁ దాఁకిన నది నిలుచునా? నీకెవ్వరైనఁ బెద్దవారలుండి బుద్ధిగఱపలేదా? మాతోడ నెకసక్కెంబులాడుచు నశ్వంబును విడువవేల? పావకునిఁ దాసి భస్మము శలభంబు చందంబున రూపుమాసి మీ తల్లిదండ్రులకు మఱవరాని పుత్త్రదుఃఖంబు సమకూర్చెదవు సుమా" యని పెక్కుతెఱంగులఁ గలనువలదని చిలుకకుఁ జెప్పినట్లు చెప్పెను.

సీత—ఆరీతినిఁ జెప్పినను వినలేదా?

నిమి—వినకపోవుటయే గాక "యాత్మభూషణంబును బరదూషణంబును దుర్జనునకు సహజంబులేయనియు సమరంబు సలుపలేక యేలయిచ్చకంబునకుఁ దొడంగెద" వనియుఁ జెప్పుచు "నింక మీకు బాణంబులచేఁ గాక భాషణంబులచే నుత్తరం బొసంగఁ జిత్తంబొప్ప" దని యశనినికాశంబులగు నాశుగంబుల నాశుగతిం బ్రయోగించెను.

సీత—ఏమి యీచిన్నవాని చేతితొందర? తరువాత?

నిమి—తరువాత నోయమ్మ! ఆసేనాని డింభకుఁడని యుద్ధసంరంభ మారంభింపక యుపేక్షింపరాదని కపోతంబు నడాయు డేగలాగున మీతనయునిడాసి యాతని శిరంబు నురంబునను బదిబాణంబులు వదనంబునను బదునేనుకోలల వక్షంబునను గాటముగా నేసి చలంబుపూని తనబలంబును బురికొల్ప వారుప్రాస ముసలముద్గర కరవాలభిండివాల ప్రముఖప్రహరణంబుల నొక్కసారి గుప్పించిరి.

సీత—(విచారముతో) హా తనూజా! ఎంతనొచ్చితివోగదా? అటుపిమ్మట?

నిమి—అటుపిమ్మట నోతల్లీ! లవుండు కందర్పసంహార సమయరుద్రునికరణిఁ గ్రోధోద్దీపిత మానసుండయి వారియాయుధంబులనెల్ల మధ్యభాగంబుననే తనఖడ్గంబుచేత ఖండఖండంబులుగా ఖండించి యండజకన్నిరూపులయి ధనుష్టంకారంబులు భీషణ గర్జితంబులుగాఁగ శరాసారంబు గురిపించి క్షణంబులో దైన్యరసమగ్నంబగుచు బరసైన్యంబు జన్యంబునుండి కాందిశీక మొందఁజేసెను.

సీత—(సంతోషముతో) బాగుకుమార! ఆతండ్రికిఁ బట్టివికావా? మునితనయా! తరువాతఁ దరువాత?

నిమి—అట్లు సైన్యంబు పలాయనంబునందఁ జూచి దండనాథుండు కుమ్మని పండ్లు పటపటఁ గొఱికి కన్నులెఱ్ఱఁజేసి మహాకాలుని మఱపించి మత్తదంతావళంబుపై కుఱుకు హర్యక్షంబు చందంబున నీకుమారునిపైకి నుఱికి సవ్యాపసవ్యంబులుగా నర్ధేందుప్రదరంబుల ఫాలంబున నేసి సోలింపఁజేసి బ్రహ్మాండంబు పగులునట్టులఁ బెద్దపెట్టుగాఁగ నార్చి కాందిశీకులయినవారిని మరలఁ బురికొల్పెను.

సీత—(భయముతో) తరువాత?

నిమి—ఇట్లు పురికొల్పఁబడిన సైన్యంబు తన్నుముట్టడింప నావంతయేనియు వైసర్గిక

ధైర్యంబు దొలంగనీక నీకుమారుం డాకుమారునికరణి మెఱసి భానుఁబట్టడాయు స్వర్భానుపగిదిఁ బరిపంథినిడాసి సరథ్యరథిసారథికంబుగా రథంబు నెత్తి యెగురవేసి గాలిపటంబులీలఁ జదలఁ మెదలఁజేసి కట్టకడకుఁ జూర్ణచూర్ణంబుగాఁజేయ, విరోధివరూథిని బెబ్బులిఁగన్న లేడికొదమల పిండుకయివడి వెన్నిచ్చిపాఱెను. సేనాపతి వచ్చెను.

సీత—(సంతోషముతో) బాగు బాగు. తరువాతఁ దరువాత?

నిమి—తరువాత నోదేవీ! ఇట్లు బలంబు పలాయనంబగుటయు దండనాయకుండు దండధరుని దండకరుగుటయుఁ గని భూపాలుండు తోఁకద్రొక్కినత్రాచువలె మండిపడి చక్రధరుండయిన హరికరణి శూలధరుండయిన శంభునిభంగిని దేజరిల్లి క్ష్మాభృత్పక్షవిచ్ఛేదంబునకు లేఖర్షభుండు దంభోళినెత్తినట్లు హస్తగృహీతకౌక్షేయంబు నీసూనుని పయికినెత్తె.

సీత—(భయముతో) హాతనయా! దండనాథునిగెల్చిన సంతోషం బుర్వరానాథుని నగల్చినపిదపఁ గదా స్థిరముగానుండుట ఇట్టిపట్ల మీతండ్రియే కాపాడవలయును. తరువాత.

నిమి—తరువాత నోతల్లీ! అట్లెత్తినకత్తినిఁ దుత్తునియలుగాఁజేసి యతినిశితబాణపరంపరలచే విపక్షువక్షంబు గవాక్షంబుచేసి తురంగంబుల భంగంబులుగావించి సారథిం ధారుణిం ద్రెళ్ళనేసెను.

సీత—(సంతోషముతో) పట్టీ! నీయట్టివానినిఁ గనుటచే నేను నిజముగ వీరసువునే సుమీ! పిమ్మట?

నిమి—పిమ్మట నోయమ్మ! అంతనాభూకాంతుండు నితాంతామర్షస్వాంతుండయి ప్రళయకాల భాస్కరుండోయన భాసిల్లి మహీధరోపరిభాగంబునుండి మహిపై లంఘించు పంచాస్యంబుభంగి శతాంగంబునుండి నీతనయునిపయికి నుఱికి "డింభకా దీనిచేతఁ గృతాంత నిశాంతాతిథి వయ్యెద" వంచు దివ్యాస్త్రంబు ప్రయోగింప లవుండు "తన సోదరుండగు కుశుండు లేడయ్యె. ఉన్న నీదివ్యాస్త్రంబు పుష్పహారంబు సేయుదునుగదా! అతఁడిప్పుడు వచ్చుతఱిగా" దని యేమేమొ తలంచునంతలోనే యహితుని యాస్యంబు వికసింప మామోములు ముకుళింపఁగాఁ దదస్త్రమహాత్మ్యంబున దిమ్మదిరిగి సొమ్మసిల్లి పుడమిపై వ్రాలెను.

సీత—హా తనయా లవా! నాకు దూరమయితివా? విడిచిపోయితివా

నిమి—అమ్మా ! ఊఁటడిల్లుము తరువాత నెత్తుటదోఁగియున్న లవుని లవంబయిన భయంబులేక తనరథంబుపై నిడుకొని పోవుచున్నాఁడు.

సీత—హా ముద్దులతండ్రీ !

చ. కలకలనవ్వుమోముఁ గని కమ్మని ముద్దును బెట్టుకొందు రే
ఖలజనులయిన నట్టినినుఁ గార్ముకపఙ్క్తి నిఁగొట్ట నెట్లు చే
తు లరికె నాఁడెఁ జిత్తమెటుదోఁచెను గీరము మీఁద ఖడ్గమే
వలువ దలంచు నెత్తుటకుఁ బాపము ఘోరము నాక పుత్రికా.

చ. బుడుతతనంబునం దఖిలపూర్వనుపర్వులగీటడంచె నె
వ్వఁడొ గడెలోన లీల వలవాలిబలంబును దూలఁజేసె నె
వ్వఁడొ శిలకట్టఁగట్టె ఘనవార్ధికి నెవ్వఁడొ యట్టి రాము పు
త్రుఁడవయి యొక్క శాత్రవుని దోర్యుగమందునఁ జిక్కినాఁడవే.

ఓ దైవమా ! మాలవునికప్పుడే నూఱేండ్లు నిండించితివా ?

ఉ. భోగము లేకపోయినను బూర్వపు భాగ్యము లేకపోయిన
న్బాగుగ నున్న నందనులు నాకదె వేలునులక్షలంచు నే
నూఁగుచునుండ సంతతము నుయ్యెలఁ బుత్రిక శృంఖలంబులన్
లాగుచుఁ ద్రెంపితం దొకటి లక్షణమే యిది నీకు దైవమా.

హా తనయా ! సుజనవిధేయా !

ఉ. అమ్మరొ తమ్ముఁ డేడియని యన్న కుశుండడుగంగ నేరితో
నిమ్మగ నాటలాడుటకు నేఁగితివంచని తెల్పుదాన నీ
విమ్మహిఁ దర్పలాతులకు నెచ్చటికేఁగితివందుఁ గద్దుదుః
ఖమ్మున వహ్నిఁగొంగునను గట్టినయట్టుల నెట్టుదాఁచెదన్.

హా లవా !

స. శరమును లొమ్మనాట ఖలశాత్రవుఁడేసిన కాలమందు సో
దరుఁ గుశుఁ గాంచి నీవెటులఁ దల్లడమందితొ యమ్మయంచు నే
సరణి నిఁ జీరితో చదువుసంధ్యలఁ జెప్పిన తాత కావవే
సరగున రావె యంచెటుల సారెకు సారెకుఁ గేకవెట్టితో

నిమి—తల్లీ ! చింతిల్లకుము. శాంతింపుము.

సీత—హా లవకుమారా !

చ. వనములఁ గష్టమొందఁ బతి పంపిన మిమ్ములఁ జూచి యేప్పుఁ జం
పి నిఖిలమీ రిఁగాయనుచు నీ వయిఁ బ్రాణము లైదు పెట్టుకొం
టి నీకను దేనిఁ జూచికొని నే బ్రదుకఁ గలదాన నీ మొగం
బును గనకున్న నన్న లవ భూతలమేటికి వేయి యేటికిన్.

తండ్రీ ! ముద్దులయ్యా ! నిలువెల్లదహింపుచున్న యీ పుత్రశోకవహ్ని నెట్లు భరింతును ? కుశుఁడింకను రాఁడయ్యె. అతఁడువచ్చి యీవార్తవిన్న నెంతవిచారపడునో ?

కుశ—(ప్రవేశించి) ఎడమకన్నదరుచున్నది. కారణ మేమయి యుండవచ్చును?

సీ. నిగమాగమంబులు నిరతంబు చదువ సం
యమి బాలురేలొకో యాఁపినారు
మోమువంచుకొనుచు మునిచంద్రులేలొకో
చేయిగడ్డము క్రిందఁ జేర్చినారు
కనుచూపు మేరనే కన్గొని పైఁబడఁ
గను తమ్ముఁడేలొకో కానరాఁడు
అదిగొ మాతండ్రి యంచాస్యంబు నెంతొ నే
సెడుతల్లి యేలొకో చేరకుండెఁ

తే. గీ. బర్ణశాల యేలొకొ తొంటిభంగిఁ గాక
కరము వెల వెల బారెను నీకంటె నీరు
వరదవలెఁ బారుచుండె నెవ్వారికేమి
నిలుకలుగలేదుగద యోచిన్మయాత్మ.

కారణంబేమో మాయమ్మగారి నడిగెదను. (సమీపించి) అమ్మా ! యేలయిట్లీలఁ దల్లడిల్లుచుంటివి ? నేనుగాని నాతమ్ముఁడుగాని యేయల్లరిపనియైనను జేసితిమా యేమి ? తమ్ముఁ డెక్కడ ?

సీత—ఇంకను దమ్ముఁ డెక్కడ ?

కుశ—ఏమీ నాతమ్ముఁడే లేఁడా ?

సీత—తండ్రీ ! కుశా ! అరణ్యంబునందొక్క క్రతువాజిని బట్టుకొని యొక చెట్టు

నకుఁ గట్టివేసెనఁట. దానిచే ధరణీధవ్రుండు కుపితమానసుండై నిశితాశుగంబులచే నీసోదరుఁబిలుకుమార్చి శతాంగంబు పైనిడుకొని పోవుచున్నాఁడఁట. ఈకడుపు మంటను జల్లార్చువారెవ్వరు ?

కుశు—తమ్ముఁడా ! మదాజ్ఞాపరిపాలన కుతూహలోపేతా ! నిజబలవిజితఖద్యోతా

మ. అనిలోనన్ బటువిక్రమక్రియముచే నాదిత్యునిర్జించియా
శనిచే నస్త్రపరంపరల్ గొనిన నీదర్పంబునుంబాసి ద
న్యునిచేఁజిక్కినహా వే జననికిన్ శోకంబు సంధిల్ల నో
యనుఁగుందమ్ముఁడ నన్నుఁబాసి చన న్యాయ్యంబౌనె నీకక్కటా.

ఉ. ఆటలచేనొకింత తడవైన గృహంబునుగూర్చి చేరక
చ్చోటికిఁబోయెనో యనుచు సుక్రుక్కుచు దిక్కులనెల్లఁజూచు చే
మాటనువిన్న నద్దిమనమాటని యొంతయుఁ బొంగి కానిచో
గాటపుఁజింతఁ గుందు క్షితకల్పకవల్లిని దల్లిఁబాసితే.

హాతమ్ముఁడా ! లవా ! నన్ను నీతోడఁ దీసికొనిపోవా

ఉ. పుట్టుటనొక్క గర్భమున భోగములొక్క విధంబుగాఁగఁ
పట్టుట నొక్క మొుజ్జకడ బత్తిని విద్యలనెల్ల నేర్చుటల్
గిట్టన గిట్టఁగావలయు నీవును నేనును నొక్కవైరిచే
నొట్టును బెట్టినట్లు మనముండినఁ బోయిన సీతకాస్పగా.

(కోపముతో) ఓరీపరిపంథీ ! మూఢా! ఏమిపౌరుషమని బాలునొక్కనిఁజంపితివి రా?

శా. ఓరీ నిన్ను మదీయబాణములచే నోడింతు యుద్ధంబునన్
శ్రీరామాధవుఁడడ్డమైనను భవచ్ఛీర్షంబు ఖండింతు దు
ర్వారాస్మద్భుజతేలివాహనములచే బాధింతు నాసోదరున్
బోరన్గూల్చితి వీకుశున్ మఱచిరావో కష్టముప్తింపచా.

చ. అని లవబాలునిన్ గెడపి యాతనిమాతకుఁ బుత్రశోక మి
వ్వానరిచి యెవ్వరీడనుచు నుబ్బెదవే వెనుకండకావరం
బు నుడిపి హానుతాయనుచు బోరునగోలను బెట్టఁజేతు నీ
జననినిఁ జూడు మీకుశునిసాహస మెట్టిదియంచు నెంచితో.

సీత—హాతండ్రీ ! లవకుమారా !

ఉ. ఇక్క డనున్న పండ్లు తిని యొట్టు లెటోపడియుండలేక నీ
వక్కడకేఁగనేల సవనాశ్వముఁబట్టఁగనేల కూడదం

చక్కటికంబుచేత హితులాడిన వాక్యము మీఱనేల నీ
కెక్కడనుండి మిత్తివలె నీతురఁగంబిటు దాపరించెరా.

చ. సమయముదప్పెఁగాన మునిసద్మమునన్ దల దాఁచి పండ్లఁ బ
ర్ణములను బొట్టనింపుకొని నాలుకగల్గనివారిభంగి వా
రములను గడ్ప కీవిటులఁ బ్రాంచదవక్రపరాక్రమక్రమం
బమరఁగఁ జూపి తెండకనువయ్యెడిభత్రిముఁ బట్టవైతివే.

పౌరుషంబును జూపుపాటిభాగ్యమే మీకున్న నాధునిచే నట్టడవికిఁబంపఁబడిన నాకుఁ బుట్టనేబుట్టరు.

కుశు—అమ్మా ! శోకింపకుము. ఊరడిల్లుము.

సీత—ఊఱడిల్లుటయెట్టులురా ? తండ్రీ ! హాముద్దులపట్టి ! లవా!

సీ. ప్రొద్దుప్రొద్దునలేచి బువ్వఁబెట్టుమటంచుఁ గాళ్లకడ్డమెవండు గదియవచ్చు
నడిపెట్టుమిదిపెట్టు మమ్మాయనుచెవండు మాటిమాటికి బతిమాలవచ్చుఁ
గుశునికంటెను ముందుఁగూర్చు నాకంచెవ్వఁ డన్నిటికిఁ దగవులాడవచ్చు
గాంతుని కేఁగుందఁ గన్నీరుదుడుచు నెవండేద్వకమాచు వనటఁబుచ్చు

తే. గీ. గడియగడియకుఁ గ్రొత్తగునడల నడచి
యెదకు నొక యింతసంతస మెవఁడుగూర్చు
ముద్దుపలుకులు ముచ్చటలు నింక మూలఁబడెనె
ముక్కుపచ్చలాఱని యట్టిముద్దుఁగుఱ్ఱ.

తండ్రీ ! నీయకాలమరణంబున కేదేవుడైన నడ్డపడకపోయెను.

ఉ. లేకయులేకపుట్టితని లీలఁ దొడల్ పయినిన్ను బెట్టి వా
పోకని యుగ్గుపోసి నెలబొజ్జను మెల్లఁగదువ్వి యాపలన్
నీకరయుగ్మ మెత్తి కడు నెవ్వఁగబాపెడు దేసికంటిజే
జేకిడ జోతజేయుమనఁ జేసితివద్దియు సాఁకవడ్డమై.

కుశు—అమ్మా ! చింతింపకుము. నీదుఃఖంబును నేఁజూడజాల.

సీత—ఓదైవమా ! నలువురిలోపలఁ దలవంపులుగా నిరాపనిందను దలమీఁద పైచి ధవునాజ్ఞచే నట్టడవిలోనుండునట్లు చేసితివి. అవిచారిక భరింపరాని యీముప్పొకటి తెచ్చిపెట్టితివి. ఇంతటితో నీకసిదీఱెనా ?

తే. గీ. కష్టములపరంపరచేత గాసినొందు
నెలఁతనన్ను దైవమువెతల్ పెట్టుచుండె

క్షోణిభారంబున వలయకుండలీంద్రు
పైనవెన్నుఁడు పవళించుభంగిఁదోచె.

కుశ—తల్లీ! శోకిల్లకుము.

చ. కలనను బోరి పోరి శ్రమగాంచుట నొక్కఁడనత్తమిల్లెనే
మెలఁపుఁడు చావఁబోఁడు వినుమో జననీ యనుజుండు గాఁడె నా
కలఁతియె నాఁడు తాఁ బ్రిదుకనిసంతనె కుండలియంచుఁ బాఱుపా
రులు వచియించినట్టినుడి రూఢియె నమ్ముఁగ నెట్టిదానవే.

ఉ. గాసిలి వాఁడు గావుగని కాళ్ళపయింబడకున్న యుద్ధమున్
బాసి దొలంగకున్న రిపుఁ బట్టి వధించెదఁ దాతప్రాణముల్
పోసినఁ బోయనిమ్ము త్రుటి పోయెద డాసెద రుద్రుఁడడ్డమై
బాసటపడ్డనే విడువ బౌరుషహీనత వీరధర్మమే.

చ. కనులను గానకెవ్వఁడు పగన్గొని నీ యుజి పెంపుగుట్టి నా
యనుజుని గెల్చె నా తులువ నానయహీనుని నంతకాలయం
బునఁగిదె పుత్తుఁ గావునను బూర్ణకృపామతి చేతవిల్లు న
మ్మును స్పృశియించి దీవనలమోఘముగాఁగ నొసంగిపంపుమా.

సీత—లవుని విధంబు విని నిన్నంపవలెనని యున్నను శత్రువునిదలఁచి నా హృదయము కంపమొందుచున్నది. జయమెవ్వరికగునోయని సంశయము కలుగుచున్నది. సంశయమేల? నీటముంచినను పాలముంచినను మీ తండ్రిదే భారము.

తే-గీ. జగతి మీ జనకుఁడు సత్యసంధుఁడేని
భర్తయందు నాచిత్తంబు పాయదేని
ధర్మమందున దైవంబు దప్పఁడేని
గలన వైరులఁ గెల్తువుగాక కుశ.

కుశ—మహాపతివ్రతాశిరోమణివైన నీయాశీర్వాదంబుండ నాకేమి కొఱంత?

ఉ. మారిమసంగినట్లు రిపుమండలి గ్రమ్మింగెద నాదుతమ్ము నీ
కూరిమికుఱ్ఱ దెత్తునిది గోయటు సేయక యున్న నన్ను ని
పేరునఁ బిల్వఁబోకు నిజవృత్తము నేను నుజెప్ప గెల్తునే
నారసి పెన్కఁ మీకొడుకునంచు వచించెద లేకయేటికిన్.

అమ్మా! తడవయ్యె. సెలవుగైకొనియెద. వందనములు.

సీత—సమరవిజయప్రాప్తిరస్తు. నీకు జయంబు చేకూర దేవదేవు నారాధింపఁ జనెద. శీఘ్ర సమరమునకుఁ బొమ్ము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

శ్రీరస్తు

కుశలవనాటకము.

:o:

పంచమాంకము.

యజ్ఞశాల.

(రాముఁడు, భరతుఁడు, వసిష్ఠుఁడు ప్రవేశించుచున్నారు.)

రాము—భరతా! ఇంకను సవనాశ్వంబు రాదయ్యె. కారణంబేమి?

అమ—(ప్రవేశించి) స్వామీ! రక్షింపుఁడు రక్షింపుఁడు.

రాము—ఎవఁడవురా యార్తుండవై దీనాలాపంబు లాడుచున్నావు?

అమ—ఆర్యా! నేను భవదనుజన్మకింకరుండను. అమరకుండను వాఁడను. వాఁడ ఘోరంబగు దురంబునఁ బీరంబు నీరంబు సెడి వచ్చితిని.

రాము—మదనుజాత పరిక్షితుండవగు నీకు భయమేమి? శత్రుఘ్నుండొక్క ముని తనయు నశ్వనిరోధకుని జయించి వచ్చుచున్నాఁడని వింటిమి. సంగరభార సంజనితాయాసుండగు నతనికిఁ దోడుగా లక్ష్మణునికూడ పంపితిమి. వారి సమరసమాచారము లెవ్వి?

అమ—అయ్యా! అవధరింపుఁడు. అట్టిరాతలంబున మూర్ఛిల్లినముని బాలకునితోఁ జనస్తృఘ్నుండు వగు శత్రుఘ్నుండు వచ్చుచుండగా నతని సోదరుండొక్కఁ డాగ్రహోదగ్రుండై రెండవ దండధరునికరణి మెఱసి భుజగంబునుడాయు గరుడుని వడువున డాసి "యోపరిపంథి నాయనుజాతుఁడని శంకింపక మూర్ఛిల్లఁజేయుటయేగాక స్యందనంబుపై నిడుకొని పోవుచుంటివా? ఇంకెందు బోఁదువు? అవక్రపరాక్రమక్రమనిర్మథితాహిత చమూసమూహుండనగు నేనిదే వచ్చితి. అనికిం డొచ్చితి. దండధర ప్రచండ దంష్ట్రాంతరంబులఁ జిక్కినవానికైన మరలుటగలిగినం గలుగునుగాని పోరనాబారిపడి పాఱువారేరులేరు లే" రని విలయకాలభీషణ

గర్జితంబు కైవడిం గేకపెట్టుచుం బిడుగులకంటె బెడిదంబులైన ప్రచండకాండంబులం దండోపతండంబులుగాం గుప్పి శతాంగంబుల భంగంబుచేసి ఘోటకంబుల గీటడంచి యేనుంగులం బీనుంగులంజేసి పట్టరాని మదంబునం బద్మజాండంబులు బ్రద్దలగునట్లు పెద్ద సింహనాదంబు చేసెను.

భర — మునిబాలకుండేన ? ఇట్టి సాహసమేడ ? ఆశ్చర్యముగా నున్నది.

రామ — ఏమి యీమాణవకుని శరవిద్యానైపుణ్యము ? తరువాత తరువాత ?

అమ — అంత శత్రుఘ్నుండు నితాంతక్రోధఘూర్ణిత మానసుండై సంవర్తసమయద్వాదశార్కుల చందంబునం దేజరిల్లుచుం బుంఖానుపుంఖంబులుగా శరంబు లరిపైగురిపి యొడలెల్ల జల్లెడయనం జిల్లుపడునట్లు చేసెను.

రామ — (సంతోషముతో) బాగుబాగు. లవణారిముందఱనా వీనియాటలు సాగుట? అమరకా ! తరువాత ? తరువాత ?

అమ — తరువాతనో దేవా ! అంత నమ్మాణవకుండు కనలి కన్నుల నిప్పులు రాల్చుచుం బరప్రాణాపహారిణియగు నొక్క శక్తిం జేతంబూని ‘ మామాత వీరసాధ్వియగు నేని దీనిచే శాత్రవుండు సమయుంగాత ’’ మని ప్రయోగింప శత్రుఘ్నుండుచెయ్యువేదిస్థండిలశాయియయ్యె.

రామ — (విచారముతో) హాయనుజా ! శత్రుఘ్నా ! మత్సవనార్థంబుపోయి నీజీవముగోల్పోతివా ? ఎట్టిపాడువేళ నిన్నంపితినో కదా ! నీ చావునకే యాగంబును జేయ నెంచితి గాంబోలు ?

మ. దురమందున్ లవణాసురాదిరిపులన్ దుర్జేయులన్ గెల్చి నా
సరసన్ జేరంగ భాగ్యమేమియని హర్షంబొందితిన్గాని య
స్థిరమౌ హర్షమటంచు నెంచనయితిన్ క్షేమంబులోనుండ గో
చరమౌనా నిజభావికాపదలు హా శత్రుఘ్నుండా తమ్ముండా.

లవణాసురాఖర్వగర్వనిర్వాపణక్రియాచాతుర్యధౌరేయ ! శత్రుఘ్న మధేయ !

ఉ. రాముండొకండు కోసలధరావరజాతకు నట్లు మాండవీ
కాముండొకండె పుత్రుండయి కైకకునుండంగ నీకు లక్ష్మణుం
డీమహిం జాలండే యొకండు యేనిక యొందులకమ్మయంచుం బో
తె మతిరాగ తావునకు దిక్కెదిరా శ్రుతకీర్తి కక్కటా.

భర — అగ్రజా ! మరణముకాదు. మూర్ఛయై యుండవచ్చును. తొందరపడెదరేల ? ఆవలి కథను విందము.

రామ — అమరకా ! అప్పటివఱకు లక్ష్మణుండు రాలేదా ?

అమ — ఇట్లు శత్రుఘ్నుం డిలాతలంబున వ్రాలినతత్క్షణమే యూర్మిళాకాంతుండేతెంచి యవనిం ద్రెళ్ళిన యనుజునిగూర్చి కొంతప్రొద్దు విలపించి యంతట వివేకంబున శోకంబున కిదియదనుగాదని యెదనెంచి విశేషరోషభీషణుండగుచుం జిచ్చుకన్ను తెఱచివచ్చిన హరుండోయననొప్పి హాలాహల సదృశంబులగు క్రూరనారాచంబుల లక్షోపలక్షలు విపక్షపక్షంబుమీందం బరగిసి లతాంతాక్రాంతాశోకవసుధారుహంబోయనరక్తసిక్తాంగునిజేసి ‘‘బుద్ధివచ్చినదా? మచ్చరంబు నివ్వచ్చరమయ్యెనా ?’’ యని గ్రుచ్చిగ్రుచ్చి గేలిచేసెను.

రామ — బాగు. లక్ష్మణ! బాగుబాగు. నీయట్టివాని కసాధ్యంబేది ? అమరకా తరువాత.

అమ — తరువాతనో ప్రభూ ! మున్ను మూర్ఛిల్లిన మునిబాలుండు నిద్దురనుండిలేచినట్లులేవ నాసోదరు లిద్దఱు నితాంత సంతోషాక్రాంత స్వాంతులై యనలానిలులోయనం దనరి చెలియలికట్టను దాటివచ్చు కడలి వడువున సైన్యంబు నాక్రమించి యశేష పరుషభీషణంబులచే దూషించి భ్రూసంజ్ఞామాత్రంబున మరలించుటయు భవదనుజన్ముండు ‘‘నేనుండ మీ డెందంబులందుం గొందలమందనేల ? రణంబున వెన్నిచ్చి పాఱుట వీరధర్మంబుగాదు. నేడు పందలై డాగిన నచ్చట మృత్యువు లేకున్నె’’ యని పురికొల్పుటయు నంత సైనికులు సంఘంబులై మాతృగర్భంబునందలి యర్భకు నిర్భరంబుగాం గప్పు మాయాతమంబునుంబోలె డింభకులంసంరంభంబునం గప్పుటయు నంతవారు మేరుమహీధరంబువోలెం జలింపక నుజ్ఞానదావానలంబునం గామక్రోధవికారారణ్యంబును భస్మీభూతంబునుజేయు పరమహంస భంగి ధైర్యభానోదయంబున నత్తమంబును బాపుకొనుటయుం దటస్థించె.

రామ — ఏమి యీయాశ్చర్యము ? బాలురయ్యు నందుం బాలులయ్యు నెట్టి పరాక్రమవంతులు. వారినిగన్నతల్లి యేనోములు నోంచినదోగదా ! అమరకా ! వదంపడి.

అమ — వదంపడి యోస్వామీ! కాలజిత్తు లక్ష్మణునకును దమ్ముండన్నకును సహాయంబుగాంగ బరస్పరజయాభిలాషలచే నంతకంతకు రణంబు దారుణంబై సుమిత్రానందనునిచే వారి బాణంబులు ధనువులు సకలాయుధంబులు రథంబులు మనోరథంబులతోంబాటు భగ్నంబులయ్యె.

రాము—పిమ్మట ?

అమ—పిమ్మట నో దేవా ! అంత నబ్బాలురు కరుణాంబులు లేక రణంబునఁ జేయునది లేక తెక్కలు తెగినపక్షులచందంబున ఘణంబులు నలియఁగొట్టఁబడిన ఫణులభంగిఁ గరములుశేరి కరులకరణి నొక్కచక్కి నొఁగి భక్తియుక్తి పద్మబాంధవు నారాధింప నతండు ప్రసన్నుండై యనన్యసామాన్యంబులయిన చాపంబుల రోపంబుల వారి కిచ్చి తిరోహితుండయ్యె.

రాము—భాస్కరా ! తమోతిరస్కరా ! ఎంత తెలివితక్కువపనిచేసితివి ? ఒక్కయేఁడు పైబడినకొలంది బుద్ధిమందగించుచున్నదా యేమి ?

తే. గీ. అకట ! మిత్రజగద్బాంధవాఖ్య లరుల
యందుఁ దపనాఖ్యమాయెందు నమరనిల్పి
స్వకులజాతులఁ జంపంగ శాత్రవులకు
ధనువొసంగితే మరియేది ధర్మమేది.

నర—అగ్రజా ! శక్తిహీనులకుఁ బరికరంబులున్న నేమి ? లేకున్న నేమి? దేహబలంబును మనోబలంబును హస్తలాఘవంబును నుండవలదా ? " జ్ఞాతిశ్చేదనలేనకి'' మ్మను దానికి ఋజువుగా నారవి గాని గివిగాని వారికేమైన నిచ్చిన నిచ్చుంగాక. సౌమిత్రిముందవి యక్కఱకువచ్చునా ?

రాము—అమరకా అటుతరువాత.

అమ—తరువాత నో దేవా ! నక్రతిమింగిల ప్రముఖ జలచరాభీలంబయిన పారావారంబు ననుకరించు రథ గజతురంగ పదాతిసమేతంబయిన సైన్యంబును మునిబాలద్వంద్వనామకమై నాకమందరంబులు కలంచి ధ్వనులు విష్ణుపదంబును ముట్టునట్లు చేసి లయకాలాభ్రంబులట్ల గర్జిల్లుచు సునాసీరశరాసనంబులీల బాణాసనంబులు గ్రాల శరధారాసారంబు గురిపించి క్షణంబులో శత్రుసమూహంబును రుధిరప్రవాహంబులయందుఁ గొట్టుకొనపోవునట్లొనర్చె.

రాము—తరువాతఁ దరువాత ?

అమ—అప్పుడు లవణాసురమాతులుండగు రుధిరాక్షుండను వాఁడు నిజదానవమాయాబలంబునందు జ్యేష్ఠుఁడని ద్వాదశాత్యద్భుతంబైన ధనువును గొనియుప్పరంబునకు గుప్పునసెగయ, నతండు వానినీడరోయున వెంటనంటి సమవర్తిసంహార సంరంభుండగు శంభునిభంగిఁ బోటు « మునీన్నటము నింగినను జిచ్చువను జొచ్చినను నిన్ను

ప్రాణంబులతోఁడ వీడ'' ననుచు దశదిశలు చెవుడువడుప నార్చుచు దఱుముచుండ విగాంచి హృదయంబుల సాధ్వసంబు సంభవింప « నితండెవరిమీఁది కొరిగి రూపుమాపునో'' యని యాత్మప్రాణత్రాణపరాయణులై యేనుంగుల పీనుంగులమాటున నొడలెల్ల మడుచుకొని కూర్చుండువారును శతాంగంబుల చక్రంబుల మఱుంగున నోరుమెదల్పక యొదుంగువారును గుఱ్ఱంబులఁ గళేబరంబులఁ జించుకొని యాపాదమస్తకంబుగా ముసుంగువేసికొని మూలలనుండు వారును బ్రతికియుండిన బలుసాకు దినవచ్చునని కాలికొలంది నలుదెసలకుఁ బాఱువారుఁగలదియై సైన్యంబు సమరంబునుండిపాయ లక్ష్మణుండు వీరరసమిట్లుమూర్తీభవించెనోయనఁ బ్రజ్వరిల్లి రోషవశంబున నమ్మునిదారకుల కవచంబులు ఛంచెను.

రాము—తరువాత ?

అమ—తరువాత నో ప్రభూ ! అప్పుడు వారిరువురు నిర్ముక్తనిర్మోక దర్వీకరులగుచు వారుణాగ్నేయ ప్రముఖ దివ్యాస్త్రంబులఁ బ్రయోగింప సౌమిత్రి ప్రత్యస్త్రంబులచేత నుపసంహరించుటయు నంత నబ్బాలు రాజ్యాశుభప్రేరితంబైనవీతిహోత్రునిచందంబున బ్రజ్వరిల్లి సకలశాత్రవ సంహారధురీణంబగు నొక్క శక్తిం బ్రయోగింపనద్ది మీయనుజునురంబు బ్రద్దలుచేయ విస్మృతుండై నిస్తేజుండై యస్తమించు తరణికరణి సరదంబున నొరిగెను. నేను దెబ్బలుతిని చావుదప్పి యీ వార్తను జెప్పుటకుఁగాబోలు మిమ్ముఁ జేరఁగంటిని.

రాము—హా తమ్ముఁడా! లక్ష్మణా! యజ్ఞమని పేరుపెట్టి మునిబాలకులకు ధారవోసితినా? శత్రుఘ్నునితోఁబాటు నీవుకూడ నంతరించితివా

మ. అనిలో నింద్రజిదాదిదానవుల సంహారంబు గావించి యి
మ్మనువంశంబునకెల్ల మండనమై మాన్యుండవై పేరుఁ జెం
దిననీవే మునిబాలుచేతబుణ మీయన్నకుం తీతితే
వనరాశిన్ దరియించి బోదెఁబడినావా తమ్ముఁడా లక్ష్మణా

ఉ. సమరక్షోణిని గాలునూదినిలువన్ స్థాణుండొ శక్రుండొ శ్రీ
ప్రమదానాథుఁడొ యండు నిన్ను బలవత్ప్రత్యర్థిసంఘంబు స్తో
త్రము సేయంగ ముదంబుఁగంటి నదియంతంబయ్యె నిర్భాగ్యు చి
త్తము శోకవడిఁ బాయకుండును సుమిత్రానందనా తమ్ముఁడా

హా సౌమిత్రీ!

మ. పదునాల్గేండ్లు చరించి క్రమ్మఱ భవద్భ్రాతృప్రయాసమేతుండ వ
య్యెదవంచున్ దనశోక మాపుకొనె మున్నే యమ్మ మాయమ్మతో
నెదిగార్చిచ్చును వేర్పు చందమున నే నీఘోరదుర్వార్తఁ జె
ప్పదునే చెప్పకయుండు టెట్టులు పథంబున్ జూపరా సోదరా.

హా తమ్ముఁడా! లక్ష్మణా! ఎడతెగనిభక్తిచే మాయడుగులు గొలిచితివి వల్లెత్తి మాఱుపలకవైతివి. కష్టసుఖముల నిలువవైతివి. భగ్గుభగ్గుమని మండునగ్నిలో నుఱుకుమన్న నువెనుకంజవేయవైతివి. నీయట్టివాఁడు నాకిఁకఁ గోటిజన్మంబులెత్తినను లభ్యమగునా?

భర — అగ్రజా! మీ రేల ప్రాకృతునిభంగి వాపోవుదురు?

ఉ. బాణపరంపరల్ పగపి వర్షము భంగి విపక్షుమీఁద గీ
ర్వాణనిభుండు లక్ష్మణుఁడు ర్మ్రాన్పడియుండఁగవచ్చుఁ గాక నిన్
మాణవకుండు గాదు రిపుమారణఖేలన దక్షుఁడైన యా
స్థాణుఁడె యైన నేమి యతిసాహసు నాతని గెల్వఁజాలునే.

యింతయనుమాన మేటికి? ఒక్కటి యవధరింపుఁడు.

తే. గీ. అమితబలుల రక్కసుల నే వాత మొనర్చి
నట్టిసౌమిత్రి కన్నులనైన విప్ప
జాలనట్టి బాలురచేత సమయువాఁడె
సింగముల గెల్చి లేడికిఁ జిక్కినట్లు.

వసి — రామా! భరతునివచనంబు నిక్కంబు. ఊరడిల్లుము.

రాము — హా తమ్ముఁడా! ఊర్మిళాజానీ! సుమిత్రాగర్భశుక్తిముక్తాఫలా! మేఘనాదమదశుండాల కంఠీరవా!

చ. క్షణమయినన్ను నెడ్వడువజాలక యుండుట నన్నుఁగూడి భీ
షణవిపినంబులందుఁ బసజాలనిపాట్లుల నొందియుంట ద
క్షిణభుజవట్లతోడఁగుటచేఁ గవలోయనుంట రామల
క్ష్మణులని పల్కరందఱిక మాయకనామమె పల్కనైతు నే.

చ. అడవులకేగునాఁడు భవదంఘ్రిసరోజయుగంబు బోకప్పుడున్
విడిచిమనంగఁజాలనని వెంబడివచ్చితి విప్పుడేటికిన్
విడిచితి పోనిమ్మంటఁగొని వెళ్ళినసోదరు నన్ను నీవు ని
ప్పుడు కృపవెంటఁబెట్టుకొని పొమ్ము కృతజ్ఞతమీఱఁదమ్ముఁడా.

భర — అన్నయ్యా! శాంతింపుఁడు. శాంతింపుఁడు.

ఉ. ఎట్టి విపత్సముద్రమున నిట్టటులూగుచునున్న భక్తికిన్
గట్టిగ నెంచినంత దరిఁగాంచరె లోకులకెల్లఁ గొంగునన్
గట్టినయట్టి బంగరముగాదె భవత్పదపద్మసేవ నీ
యిట్టిమహాత్మ్యసంపదల నీవెఱుఁగ విదేమిచిత్రమో.

రాము — హా తమ్ముఁడా! సౌమిత్రీ! ఇంక నాపాదుకన్నులకుఁ గనుపింపవా? నీకు నాకు ఋణము నేఁటితోఁ దీఱిపోయెనా? చెయిమొక్కటి కత్తిను బుచ్చుకొని కఱుకుమ్ముండుతును నీవును నన్ను దుఃఖసముద్రములోఁ బడవేసితిరా? నాకు దరియేది? ఎట్టి దురదృష్టుండను?

సీ. శైశవంబాదిగా క్షణమైన నన్నెడఁ బాయకవెన్నంటె వచ్చియుంట
నగరమందుండక నాతోడనే తెంచి కానలందిడుమలఁ గాంచియుంట
సమరరంగంబున శక్రజిత్తాదులన్ గినుక మదర్థమై గడపియుంట
సీతావియోగంబుచే గాసినొందఁగ జిత్తశాంతికి నేవో చెప్పియుంట

తే. గీ. నిన్ను బోలిన యవరజుం డెన్నిజన్మ
ములను వెత్తినదొరకఁడం చలరుచుండఁ
దుట్టతుదకు నీకష్టంబు పెట్టినావె
తమ్ముఁడా లక్ష్మణా సుమిత్రాకుమారా.

భర — యజ్ఞవేదికాసమాసీనా! హోమధూమావిలశోణనయనా

ఉ. నీటనొ పాలనో జనుల నీదయవచ్చినయట్లు ముంచు నీ
బోఁటిమహానుభావుఁడె సుప్రాజ్యుఁడె పామరుమడ్డి నేడ్వ నే
పూఁటకుఁబోట్టకై వెతలు పొందెదు వారికి లెక్కదంతులే
యేటను ముణ్గికొట్టుకొని యేగఁగ నక్కకుఁబాటి రేవొకో.

వసి — రామా! ఊఱడిల్లుము. సౌమిత్రికి మరణంబుగాదు. మూర్ఛమాత్రమే తలంచెద.

రాము — అయ్యా, మీవచనంబు లీదుఃఖసాగరమగ్నుఁడైన నాకు నిరర్థకంబులు. నాకుడిభుజము పడిపోయెను. నాకింక లోకమే లేదు. ఈసవనదీక్ష లెందులకు? నలువురి మొగంబు లెట్లుచూతును? తలయెత్తుకొని యెట్లు తిరుగుదును? బ్రతికియుఁ జచ్చినవారిలోఁ జేరితిని. అదిగో లక్ష్మణుఁడు నాకంటిలో మెలంగుచున్నాఁడు. హా సోదరా! సౌమిత్రీ!

చ. వనమునఁ దన్నుఁ డించఁ జెను బాములఁ గానిలి సీత యెంతయున్
గనలుచు నిన్ను జచ్చెదవు గాకని కాఁక శపించియుండ న
చ్చు నను జగాకయున్న నిను శూరు రణావనిఁ గూల్పఁ జాలు నే
మునిశిశువుండు నాకనుల ముందఱ నాయువు నీకు నిండునే.

ఓసీతా! ధరణీజాతా!

ఉ. అగ్రజుఁ డాడినట్టి నుడి కడ్డముఁ జెప్పఁగలేక లక్ష్మణుం
డుగ్రవనాంతమందు నిను నుంచఁగ నాతఁడు తల్లిఁ బాయు
వాగ్రహదృష్టిఁ జూడఁదగ దాజ్ఞ నొసంగిన రాము వీని నే
నిగ్రహబుద్ధిఁ జంపి యవనీసుత పుణ్యము గట్టుకొమ్మిఁకన్,

ఓ సచ్చరిత్రా! సుమిత్రా! తల్లీ!

చ. క్రతుభవు పేర నీసుతులఁ గారణజన్ములఁ జావఁ జూచె దు
ర్మతి రఘురాముఁ డంచనక భ్రాంతిఁ బోయిన దారిఁ బోవ నా
మృతివిని యేడ్చు మాజనని యొప్పెటొ డగ్గతి మీరలిద్దఱున్
ధృతిఁగని యూరడించుకొను చెట్టులొ యట్టుల నేర్పుమాసుఁడీ.

భర—అగ్రజా! మీరు ప్రాజ్ఞులయ్యు నజ్ఞానిరీతి నంతకంతకు పెత్తినిబడుచున్నారు. సౌమిత్రులకేమి? మరణమేడ? మూర్ఛయని నమ్ముఁడు. వారిని మూర్ఛిల్లఁజేసిన బాలురు వధ్యులు. కావున,

ఉ. చచ్చిరనే గదా రిపులకేరడ మమ్మని వారి బొమ్మలన్
వ్రచ్చెద రక్తవాహినులఁ బాఱఁగఁజేసెద గృధ్రకోటికిన్
ముచ్చటదీర్చెదన్ విజయమున్ గొనివచ్చెద నాదు ధైర్యమున్
మెచ్చి వియచ్చరుల్ విరులమేదిని నెల్లెడఁ జల్లఁ జెల్లఁగన్.

రాము—తమ్ముఁడా! భరతా! ఎంతవెఱ్ఱివాఁడవు? ఇంకను మనకు జయమా? వినుము.

మ. బలగంబంతయు రూపుమాసె మదవత్స్పర్ధినాశంకరుం
డలశత్రుఘ్నుఁడు వాసె లక్ష్మణుఁడె యన్యాయంబుగా వించి పె
ద్దలయందైక్యము నొందెఁ గష్టదినముల్ దాపయ్యె సౌఖ్యంబికన్
గలలోనమ్మకు శ్రీలు మీ పదిసెవెన్కన్ బోయెరా సోదరా.

కాలము కానివచ్చుడు మనమేమి చేయగలము? కావున

ఉ. మనకులమింతతోఁ బరిసమాప్తము నొందకయుండినట్లు లే
యను వున నైననీవు మని యంతము నొందినయట్టి వారికి
న్దనివిగ నీటిబొట్లను దినంబు విదుర్పఁగదయ్య పాపపుం
దనువును బాసి నాయనుగుఁదమ్ములు పోయిన దారిఁ బోయెదన్.

భర—అన్నయ్యా! ఇప్పట్టవిధిలేక పెద్దలకెదురుచెప్పవలసి వచ్చినది మన్నింపుఁడు. రిపులను జయించి యిహలోకసౌఖ్యంబు లనుభవింపవలయును. లేదా వారిచేత జచ్చి పరలోకసౌఖ్యంబులను బొందవలయును. ఈరెండు పద్ధతులుగాక మూడవది యుత్తమక్షత్రియుల కుచితంబుగాదు. ఊరక చచ్చిన నేమి? సద్గతిఁ గాంచవలదా? రణహతులైన సౌమిత్రులకుం బోలె నాత్మహత్యఁజేసికొనుమీకు నుత్తమలోకప్రాప్తి యెట్టులగును? కాకున్న వారి నెట్లు కలిసికొనఁగలరు? ఇంతియేగాక యాగంబు చేసినంగాని సద్గతి కలుగదు. మఱియాగంబునకు తురగంబు వచ్చితీరవలయును. శత్రునాశనము గాక తురంగంబు రాదు. గావున నెట్టులైన శత్రునాశనము కర్తవ్యము.

వసి—భరతుఁడు పల్కినది లెస్సైనమాట.

రాము—అవును. చక్కఁగా బోధించెను. (కోపముతో) ఓరోరి వైరులారా!

మ. మనుశత్రుఘ్నునిజంపి కోపదహనున్ బుట్టించి నాయందితా
నిని సౌమిత్రునిజంపి భగ్గుమని మండింపంగ మిమ్ముప్పుడిం
ధనరూపంబున వేగ్రహింపఁగవడే నాబోటివాఁడన్నరై
తనరన్ బాలకులార యీదినమె మీతప్పేసిన నిల్చుఁడీ.

వ. అనుజులఁ జంపినారనుచు నంగుటమాదిగ నెత్తిదాఁక భ
గ్గునమండలంతయు న్వడక క్రోధదవాగ్ని మండుచుండెఁ గా
వున రిపురక్తమున్ దనివివో నభిషేచనమేను జేసికొం
దును ప్రియసోదరా భరత తూణము బాణముఁ దెమ్ము యిప్పుడే.

భర—చిత్తము. అటులనే తీసికొని యారాధనవనమునకు వచ్చెద. మనమిక పరమరుల దునుమాడుదము. సౌమిత్రులను దీసికొనివత్తము. వృషాశ్వంబును విడిపించుకొనివత్తము. కార్యము నిర్వర్తింతము.

రాము—మంచిది రమ్ము. అమరకా! నీవు పోయి రథంబు నాయత్తంబు సేయుము.

అను—చిత్తము. (నిష్క్రమింతురు.)

రామ — వసిష్ఠమునిచంద్రమా! తురంగంబురాకున్న యాగంబు సాంతంబుకాదు. కావున నే వెచ్చెరపోయి వచ్చెదను. మా నమస్కృతులంగొని యాశీర్వదింపుఁడు.

(నమస్కరించును).

వసి — మీకు శుభములు కలుగుఁగాక! పోయిరండు. మాకనుష్ఠానకాలంబాసన్నంబైనది. పోయెదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు).

శ్రీరస్తు.

కుశలవనాటకము.

షష్ఠాంకము

వనము

(శరచాపంబులతోడ కుశలవులు ధనుర్బాణంబులతోడ రామభరతులు ప్రవేశించుచున్నారు.)

రాము — సోదరా! భరతా! అదిగో మనము విడిచిన సత్త్రహయము, దానికి యుంగట నెవ్వరో యుద్ధబాలకు లున్నారు. నేనీచెట్టునీడ నొకింతకాలము విశ్రమింపెదను. నీవు ముందుపోయి బల్లిదులతోడ బవరంబాయని వారికి పెక్కుభంగుల బోధింపుము. నీబోధనలు రుచింపనిచో సమరంబున కుపక్రమింపుము. నేనువచ్చెద.

(చెట్టునీడను గూర్చుండును.)

భర — చిత్తము. తమయాజ్ఞప్రకారంబున మెలంగెద. నేనిదే పోయెద.

(ముందుకు నడచుచున్నాడు.)

లవు — అన్నయ్యా! కుశా! విపత్కుజీవకం జకుంజరా!

ఉ. తమ్ములచావుఁ జూచియుఁ దా బ్రదుకన్ ఫలమేమియుంచుఁ జి
త్తమ్మున నెంచివచ్చెడి నితండనుగ త్రికి నిద్రికాద సా
త్యమ్మిట్లుండఁగావలవదా మనతల్లికి వీరమాత్ర నా
మమ్మును వీరతల్లికి కుమారులశోకమునుండె నింతకున్.

కుశ — అవును. అదిరొమ్ముట్లనువాగ్నియున్నది. కానివీనికిబుద్ధిగఱపి రణవిముఖునిఁ జేయఁ జూచెద. వినఁడేని యుద్ధంబునకు సన్నద్ధుండనయ్యెద. (భరతునిజూ-

మ. వచ్చినయట్టి సోదరుల చందముఁ జూచియు బోయపల్లెఁగా
ముచ్చటతోడవచ్చితివి మూర్ఖతనానఁ బేలియున్నవే.
చిచ్చునుబోని గర్వమున శివమునులన్ విడుకీటక్రియన్
జచ్చెదు తర్పణోదకముఁ జల్లఁగ సంతతికొక్కఁడుండెనే.

భర—ఓరీమూఢా! ఆత్మభూషణపరదూషణపరాయణా!

ఉ. నింగినినేలనున్గనగ నీవిటునోటికివచ్చినట్లు వా
గంగలకార్యమే మెనిగాయనుకొంటివో నీవు నన్ను నో
బెంగలిచాలుజాలునిఁక బ్రేలకు గ్రిందనుఁగట్టు గడ్డిపో
వం గదలింపఁజాలని యశక్తున కర్బుదముల్ పరిగల్భనుల్.

కుశు—ఓరి యవినీతా! నిజపారిణపారణ కుతూహలోపేతా! మావి ప్రగల్భములా? నీవిసత్యవాక్యములా? ఇఁదేవిసత్యమో యీసమరరంగంబుననే బయలుపడును గాక. రమ్ము.

భర—ఇప్పుడు వచ్చినట్లు దూరుటకాదు. అనిరోయునదరుపలయును. కాలహరణంబేల జేసెదవు? దురంబునకు రాక తప్పిననవో వచ్చిన నీతమ్ములను కలిసికొనవలెను. వారినటుకే కడుదూరమరిగియుందురు.

భర—(తనలో) కోపమా! ఒక్కింతకాలము నా చెంతకు రాకుము. వీరు బాలురు. కావున వధియించినలాభ మేమి? వారి తీవ్రంవనలేక చతురుపాయంబులలో మొదటిదా డింటిచే రణమునివారించెద. అట్లుకానిచోఁ జతుర్థోపాయంబు నేనుపయోగింప నీవురమ్ము. (ప్రకాశముగా) బాలులారా!

ఉ. అంటిరి యేమియో యవియన్నియు సైఁచెద నేనుబిల్లల
ప్లంటినిగానఁ జంప వది నాకును మాత్రము గొడ్డకార్యమా!
యింటికిఁబోయి చల్దితినుఁడీ యటుగాక నిఁజావఁ బిస్మ్రటన్
గంటమున త్రిపెట్టుకొని సొంగినఁ గన్పడు వారికల్లికన్

లవు—చీ. క్షత్రియానర్హంబులును బ్రాహ్మణార్హంబులు నైన వచనంబు లుగ్గడింపుచున్నావు. తమకంటె నధికబలశాలులు వచ్చినప్పుడెట్టియుగ్రవాచేతస్సులకైనను వారలయెడ హీనతయే పరమశాంతగుణంబు సంభవించునన్నియు నప్పుడు దేహము వదిలేక ఎకాఖలుగా నిట్టివేదాంతంబులు పుట్టుననియు వినవిన్నారము కాము?

భర—ఓరిబాలుఁడా! నీబాగుదలంచి చెప్ప నింతమాటనంటివి?

లవు-ఉ. ఆలమునర్పిగాంచుమ జయాపజయంబుల నొందు లేనిచోఁ
గాలికొండిఁ బట్టెదుమ కాలమతప్పఁగ నేమి తప్పెగన్
బాలుఁడ బాలుఁడం దనకు బాలుఁడొ కన్నులవిప్పిచూడ నీ
పాలిటికాలుఁడో యిటేడు వ్యర్థప్రబల్కులచేత నేమగున్.

కుశు—నీవు వచ్చిన మీయమ్మ సుఖించునని యనికి పనుపంబవేయకుము. రణముఖంబునఁజచ్చి వీరస్వర్గముఁగన్న నతు నిమ్మాతకు తృప్తిగామాత విలపించునా? అంతకన్న వేఱేమికావలయును? కనుటయాఁచులకేగదా!

భర-ఉ. వచ్చియు రాని పల్కులను బల్కెదు మూనలరాట మీమొగన్
గచ్చె జనింప దేయ విశిఖంబులఁ జేతుల యూడ దాఁడుచే
నిచ్చెదిఁ గంటఁ బెట్టుకొని యొంత వచించిన సార్థకంబుకే
దిచ్చట నేమి చేయఁగల నింతకుఁగాలము మీకుమూఁడుటన్.

రాము—(లేచి తనలో) ఈబాలురు నా భరతునితోడ వాగ్వాదంబుసేయుచున్నారు. నేను సమీపించెదనుగాక. (దాని ప్రకాశముగా) బాలకులారా!

ఉ. ఎవ్వఁడు తండ్రి మీ జననియెవ్వతె నామము తెల్పుఁ డిమ్మెతో
నివ్విలువిద్యలన్ గఱపె నెవ్వఁడు కాఁపురమెందనిట్లు మీ
రివ్వనభూమి గ్రుమ్మరఁగ నేల తనూజుల మిమ్ముఁ బాపలన్
దవ్వులఁబాని యెట్లు తలిదండ్రులు ధైర్యముఁ జిక్కఁబట్టిరో.

కుశు—ఓరీ వైరి! వృథావాచాటా!

ఉ. మాటలవేట నీదొ యొకమాదిరిని మమ్ములమాయఁబుచ్చి
పెట్టికి నింతమాత్రమున కేము ప్రసన్నులమా చునార ఘో
ఘోటము నిత్తునే జననగోత్రవిమర్శనమేల నీకుఁ బో
రాటము సేయవచ్చితివి రక్మిటు విద్యము నొందఁగాదు
తమ్ముఁడా! లవా! సమదశాత్రవకానన దావానలా!

ఉ. వైరి యొకండు పోయెఁ బలుభాగము లిద్దఱి కట్టులందు నీ
నారయుచుండె వైభగతి నన్న తనంతటతాను వచ్చి రా
ఘార యిట్లయ్యె మెమ్మనుజా మానుజాతునిఁ జంపు ముగ్రజన్
బేరును జెప్పి చంపెదను బెద్దయుఁ గన్నులపంట నయ్యెడిన్.

రాము — అనుజా ! భరతా !

చ. కనుంగొన వీరి వేసములు బ్రాహ్మణులోయనిపించు మాటలన్
వినిన నరేంద్రపాళి ముఱిపించు ధరామరసూనులైన నీ
యనుపమశౌర్యధైర్యము లనన్యశరీర విలాసరీతు ల
బ్బునె క్షత్రియుండ్రకుఁ దప సుపుత్త్రులుగా నెపుడావరించినన్.

కావున వీరు క్షత్రియకుమారులే. అయినను బాలురగుటచే వధ్యులుకారు. బుజ్జగించి చెప్పెదను. ఏదియయిన నభిలషించిన నిచ్చెదను. బాలురారా !

ఉ. కావలెనన్న నీ తురగంబు నొసంగెద దంతులిత్తు భూ
షావళులిచ్చెద న్వలయునంతటి విత్తము నొడకిత్తు మ
జ్జీవసమానమై తనకు శ్రేష్ఠపదార్థమునైన నిచ్చెదన్
గావున గుఱ్ఱము న్విడిచి కాదన కేరలు రండు వీటికిన్.

లవు-ఉ. దాతవు కావున న్వలయు దాని నొసంగెద విట్టియాగికిన్
జేతులు చాఁచుచోఁ గి యట సిగ్గిఁడి యివ్వఁడు వాజివారణ
వ్రాతములీవ చూచితివ పట్టినపట్టుఁ దొలంగమేము నీ
శాతసుడానిచెప్పకొను ధైర్యము గల్గిన రమ్ము పోరికిన్.

ఉ. పట్టఁడు శూరుఁడున్న గ్రతువాజినటంచు లిఖించి పట్టమున్
గట్టుటబద్ధమో రణముఖంబున శూరుల మేముకామె మ
మ్మెట్టులనైన గెల్చికొని యేగుట యుక్తముకాదొ లంచమున్
బెట్టఁగ నేల పౌరుషమె వింటినిభూనిన రాజకోటికిన్.

భర — (కోపముతో) ఓరోరి బాలురారా ! బాలనాయకము సేయుచుంటిరా ?

ఉ. ఎన్నిదురుక్తులన్న నను సేనని లెక్కను బెట్టనైతి మా
యన్న మహానుభావు సుగుణాఢ్యుఁ జతుర్దశలోకపూజ్యు మీ
రన్నదురుక్తికే సయితు నా యఱకాలను రాచివేయనా
మిన్నకయున్న కొద్ది మితిమీఱుచు నెత్తికి నెక్కుచుంటిరే.

చ. నుడులను మాటిమాటికిని మ్రొక్కఁగఁ జేసిన పఙ్క్తికంధరున్
దురమున గెల్చినట్టి ఘనదోర్బలుఁ డీకరుణాబ్ధి కాననాం
తరమున బాలురన్ గడవ ధర్మము గాదన యూరకుంట మీ
రలని మితెంతనవ్వులను నల్లరి కిట్టు లుపేక్షమింతురే.

లవు — ఓహో ! రామ్యుఁ డయోధ్యానాయకుండగు రాముండు కాఁబోలు ? అటులయిన నితని చరిత్రాంబు మాకుఁ గొత్తది గాదు. ఓ జనవరసుతసోదరా ! రామా

ఉ. పోరులు చేసిచేసి శ్రమపొందిన దాంతుని రామ గెల్చుటో
నారి యటంచు నెంచక ఘనంబని తాటక నేఁగూల్చుటో
సారములేక భూరుహముచాటున డాఁగుచుఁ గోతిఁ జంపుటో
యీరణవీరులన్ గెలుచు టేమనుకొంటివొ నోటిమాటలే.

కుశ — సోదరా ! ఇతని చరిత్రాంబులు వెక్కులుగలవు.

గీ. కుంభజన్ముండు ప్రడిసిట గ్రోలి విడచి
నట్టియుదధికంబునకుఁ గట్టఁగట్టెఁగపుల
తోడుచేత నితండట్టివాఁడొ పైకి
మాత్ర ముత్తమచిహ్నలు మాయయేమొ ?

భర — సోదరా ! విరసులగు వీరితోఁ బనియేమి ? మనగుఱ్ఱంబును దీసికొనిపోవుదము.

(గుఱ్ఱమును దాయుచున్నాఁడు)

కుశ — ప్రాణంబులయందు నిరాశఁ జేసుకొని యేగుచుంటివా ? నీవుకాదు మూఁడులో కములవారేకీభవించినను గుఱ్ఱంబును విడిపించుకొని పోవలేరు.

(భరతుని నడ్డగించుచున్నాఁడు)

రాము — క. కులమా పిటికితో లితులమె
యలనా గనుముక్కుపచ్చలారని మాతోఁ
గలనా విధిగల నీయం
గలరా యిదియేటివత్తి కందువులారా.

ఆవత్తిమాని గుఱ్ఱంబును విడిచిపెట్టఁడు. కుఱ్ఱలగుటచేఁ జాలిగొంటి. యింగానొక్క క్షమింపుచున్నారము.

లవు — అరులమగుమాపై నింకకనికరమేల ? తొలఁగుఁడు.

ఉ. కావుమటంచుఁ గాళ్ళఁ బడఁ గాచుట మీసము దువ్వరమ్మికన్
నేవురువచ్చుచుట్టినను వెంపరలాడుట క్షత్రియోచితం
బావిధ గాక యీరితువు నాగయ మూరయఁగోమ భ్రష్టిన
ల విలువేల్బట్టి ... భేదములకోక్ దలవంపుగా నిసీ.

భర — ఓరోరి ! కన్ను తెరవని కూనలారా ! మీ నేమంబు మగోప మేపెంతచెప్ప విననుంటిరి. రాయ తేమ్ నారని యసమర్థులని తలంపుచుంటిరా

మేమిప్పుడు శాంతంబుగానున్నను సమరంబునకుఁ జొరఁబడిన సహస్రార్కుల చందంబున నుందుము.

కుశ—

ఉ. చెప్పిరియున్నరౌరా చెవులుచిల్లులువోయెడుభంగిఁ బ్రజ్ఞలన్
గుప్పున నేలఁగూలి రాళకోలనె బూరుగచెట్టురీతి మీ
రప్పగిదిన్వచించి తుదకంతమునొందెద రెందుఁబోలికల్
తప్పె శియన్నదమ్ములకు దండుగొపండుగొ యొక్క చేయఁగన్.

లవ—అగ్రజా ! అటు కావ్వనించినను వీరు జాగుచేసెదరేల ? క్షత్రియులు కారా? కరంబులయందు శరంబులను ధరింపరా ? తమ్ములను గెడపినవారమగుటచే శత్రుప్రులమని యెఱుంగరా ? కారణంబేమి ? (ఆలోచించి) అనుజవినాశసంజనిత సంతాపాతిశయంబే. అంతకన్న వేఱులేదు. ఓభూపాలాభిధానులారా !

చ. కడుపెడుశోకభారమునఁ గ్రాగెడువారము నవీరితోఁ
దొడిబడిపోరనేయుటెటో తోఁపదటంచు భయంబు గన్నచో
నుడివెదనొక్కవాక్యము వినుండెక నీసవనంబు పేరు దే
వుఁడెఱుఁగుఁ గాని ప్రాణములఁబోకడపెట్టక యింటికేగుఁడీ

కుశ—తమ్ముఁడా ! దయార్ద్రహృదయుండవై యిట్లుపలికితివి కాని వీరు.

చ. మనలను గెల్చి యాగము క్రమంబుగఁజేసెద రట్లుకానిచో
మనవరశస్త్రశస్త్రముల మ్రిందెద రంతియగాక యుద్ధభూ
మిని విడఁ బందలే జతులె మీసముఁ గాంచని వారె లజ్జకం
బె నునురుతీపియొక్కటె గణింపరె కీర్త్యపకీర్తులింతయున్.

మాతీవ్రబాణపరంపరల కోర్వఁజాలక శరణంబొచ్చినసరే, అట్లుశరణాగతణావక

ఉ. గ్లానిని నొక్కవేళ బ్రతుకన్దలపోయుచు మాయవేషముల్
పూనిన నింద్రజాలము నపూర్వముగాఁ గనిపింపఁజేసిన్
ప్రాణము తోడ నేవిడుమవాఁడనె వచ్చిన నింకనొక్కమా
టైనను జంపకుండుదునె యంతటివెఱ్ఱినె కోపముండదే.

రాము—భరతా ! వీరుగురువులయాజ్ఞలో మెలంగినట్టులేదు. దానిచే వాగ్ధోరణి కద్దు లేకున్నది. ఇంకను పేక్షించుట యుచితంబుగాదు. డింభకులారా !

గీ. భానుకులుఁడొ దశరథాత్మభవుఁడ నేని
నేకపత్నీవ్రతంబు నే నేద నేని

నాకుమారకు లీరైన నాదుశరము
విడక వజ్రప్రహారమై వెలయుఁగాత.

(బాణము విడువఁగ వజ్రహారమగును.)

ఏమిది యాశ్చర్యము ?

భర—ఆశ్చర్య మేమియున్నది ? తమరన్నమాటతప్పునా ?

రాము—ఏమంటివి ?

భర— గీ. భానుకులుఁడొ దశరథాత్మభవుఁడ నేని
నేకపత్నీవ్రతంబు నే నేద నేని
నాకుమారకు లీరైన నాదుశరము
విడక వజ్రప్రహారమై వెలయుఁగాత.

అని నుడివితిరి. దివ్యశరసంధానచాతుర్యంబుచేతను దోర్బలక్షాత్త్రశౌర్యవీర్యంబులచేతను మిమ్ములను బోలియున్నారు. చారువదనవిలాసాదులచేతను శిరీషకుసుమపేశలశరీరసౌకుమార్యంబులచేతను మా వదినెగారిని బోలియున్నారు. నిక్కముగా వీరు మీకుమారకులే.

వసి—వాల్మీ—(ప్రవేశించి) సత్యము సత్యము సత్యము.

రాము—మాభరతుని మాటలకు వసిష్ఠ వాల్మీకులే సత్యమని సాక్ష్యమిచ్చుచున్నారు నాభాగ్యమేమి ? మునీంద్రులారా ! వందనంబులు. (నమస్కరించుచున్నాఁడు)

వసి—వాల్మీ—శుభంబు కలుగుఁగాక.

కుశ, లవ—(తమలో) ఎంత తప్పొనరించితిమి ? విద్యలనేర్పుట గురువుల నాదరించుటకా ? ఈయుపచారంబునకుఁ బ్రాయశ్చిత్తంబుకలదా ? (విచారించి) తెలియక యపచారము చేసెడిదేమి ? తాపసోత్తములారా ! వందనంబులు తండ్రులారా నమస్కృతులు. (నమస్కరింపుచున్నారు.)

రాము, భర—జయము కలుగుఁగాత.

కుశ—చ. ఘనమగు మీమహత్త్వమును గాంచఁగనేరక మందబుద్ధినై
జనకుఁడవంచు నే నెఱుఁగఁజాలక తప్పొనరించినాము నా
తనయులు చేయుతప్పులను దండ్రులు సైఁతురు గాన సైఁ
జననిని జూచి రైన మము సాఁకుము తప్పును గాంచు మొప్పగాన్.

లవ—శా. అయ్యా వోరాపో మే మెఱుఁగమైతిమి యయ్యయటంచు నెమ్మ
తయ్యె వచింప నమ్మితిమి యాజిముఖంబునఁ బూజ్యులైన మి

న్నయ్యలఁ దూటనాడితిమి యజ్ఞకవాజిని నిల్పి సేఁచి మా
యయ్యవు కమ్మ కేవలదయారసదృష్టిని మమ్ముఁ బ్రోవుమా.

కుశు—ఉ. అమ్మను జేరి మాజనకు నర్మిలి నిప్పుడ చూపుమంచు ని
త్యమ్మును బోరి మేమడుగ నత్తఱి కత్తఱి రేపు మాపటం
చిమ్మయి నద్దుచుండె నిఁక నేనును దండ్రిని జూచు నంత భా
గ్యమ్మును నోఁచ మైతిమని యాశను వీడితి మంతకంతకున్.

లవు—ఉ. అట్టులనుండ మా ఫలవశంబుల్ని గూడ బండినవోయనంగ మీ
రిట్టుల వచ్చినారు కృతకృత్యుల మైతిమి జన్మమెల్ల ని
ప్పట్టునఁ బూతమై పగఁగ బంగరుఁ గొంగను మెట్టినాము మి
మ్మట్టి మేము చేసినది పుణ్యము మాంతెఁ జేయ రెవ్వరున్.

రాము—నన్నుఁడను నమ్యంగను.

వసి—విశ్వామిత్రకరతసంగతుఁ డార్థంబుయి లోకపక్షంబులం గలిగిన రాజీవాక్షుని నిన్ను నామరుఁలమీఁదికి నీజనమం జెట్లంపెదనుకొంటి. భవత్సహాయంబున సవనదీక్ష వహించి కీర్తి నొందినపిదప నీయనుపమవిక్రమంబునకు నాశ్చర్యంబు నొందితి. ఆయాశ్చర్యంబునకన్న నీపుత్త్రుల శౌర్యాటోపంబులఁ జూచి మిగుల మున్నవి. కూరులగు పుత్త్రులను గాంచుటకన్న నీకు సుకృతమేది? మీయట్టివారిని శిష్యులనుగాఁ గాంచుటకన్న నాకు సుకృతమేది? "పుత్త్రాదిచ్ఛేత్పరాజయమ్ము" అను వచనంబునకు లోకార్థంబై నిదర్శనమిచ్చితివి.

వాల్మీ—చ. సుతులను బ్రేమచే [illegible] మా [illegible] జూడని యట్టులాజిఁ బా
యితి నదిగాకయున్న [illegible] భార్గవునంతవానినే
ధృతి వెయిగల్పినట్టి [illegible] తద్వంశమున నద్దుమా
మతిని వహించి నీసుతుల మన్నన దన్పుము [illegible]కొనికన్.

నేను వరుణలోకంబున కరుగుటచే నీసామర్థ్యం బెఱుంగక కందువలీ తపాన తించిరి. క్షమింపుము. నీవనుగ్రాహకుండవు. వారనుగ్రాహ్యులు. నీవు తండ్రివి. వారు కొడుకులు. నడుమ నే నేమి చెప్పవలయును.

కుశు—తండ్రీ! కులాలకఘటనంబునం జేసి మృత్తునందు ఘటకుంభాది వివిధభేదవ్యవహారంబు కల్పితంబయిన చందంబునఁ దత్తత్కాలానుగుణ్యంబుగా ననేకరూపాత్మకంబుగా నీలోకంబు నీచేఁ గనుపట్టుచుండు. అద్వయుండవై యమేయుండవై యవ్యయుండవై యతిగుణుండవై యఖిలాత్మకుండవగు నీకు మిత్రశత్రువు లుండుగే?

నిర్గుణుండవయిన నిన్ను రాగద్వేషాదులు బాధించు టెట్లు? నీవు సాక్షాద్విష్ణుండవు. నిరాకారుండవయ్యు భక్తజనతయనోపాయంబునకయి సాకారుండవయితివి దుష్టశిక్షణశిష్టరక్షణంబునకయి లీలావతారంబు లెత్తెదవు. తప్పు క్షమింపుము

లవు—ఆమోదజనకా! జనకా! భక్తిలేకిను పుష్పాంజలికన్న భక్తిచేనిడు పదతాడనంబు శ్రేష్ఠంబుగాదె? కావున దుర్జనులని యెంచకు. దుర్జనులని కరుణచేఁ గాడకుండు టెట్లు? భానుకిరణంబుల కుచ్చనీచస్థానంబులు గలవే? సోముండు సురాసురటంబునఁ బ్రతిఫలించఁడె? గంగ యెవ్వరిని బునీతులఁ జేయదు? మీరెఱుంగనిదేది? తప్పు మన్నింపుడు.

రాము—కుమారులారా! సంతసించితి. భవదిష్టంబులు వేఁడుడు తప్పు కొసంగెద.

లవు—కల్పవృక్షము వలెఁ దనరుచుండ మాకేమికొఱంత గాని యొక్కటి దయచేయవలయును. ఏదియన.

చ. అగయక తన్ను జానపదులాడినని దకు మీవి రోగపుఙ్
భరమున కప్పుడెపు తీవ్రులు నాహినులట్టులఁ బాఱిరాల్చి వే
మగనిన బెంగఁ గొందుమని యట్టులు మాయచు లోనఁ బ్రమింగు చీ
త్త్ర్రిరపయి కల్యమాత్రమున శేషిలు మాజననిన్ ధరింపుమా.

వసి—రామచంద్రా! వీరిప్రార్థన మంగీకరింపుము.

వాల్మీ—రామా! రఘుకులసుత్రామా!

ఆ. వె గురునికాసనంబు నెరవేర్పఁ గొడుకుల
ముద్దుఁదీర్ప మాకు ముదముఁ గూర్ప
నగ్నిసాక్షి గాఁగ నందిన సీతను
వేగ్రహింప నిన్ను వేఁడువాఁడ.

రాము—వాదంయమీశ్వరా! మీకన్నసన్నల మెలఁగు నీకింకరుఁ డింతగాఁ జెప్పవలయునా? మీయాజ్ఞ నెప్పుడు మీఱువాఁడను గాను, సీతను బిల్వనంపుడు.

వాల్మీ—నిమీ! నిమీ?

నిమి—(ప్రవేశించి) ఆజ్ఞయేది?

వాల్మీ—నీవుపోయి రామాజ్ఞయైనదని సీతామహాదేవిని దీనికొనిరమ్ము.

కుశు—త్రిభువనవిఖ్యాతా! తాతా! మాపినతండ్రులని యెఱుంగక కదనంబునఁ జేతులారఁ జంపుకొంటిమి. వారు పునర్జీవితులుగాకున్న మేము బ్రతుకఁజాలము. కాన వారిని బ్రతికింపఁ వేఁడెదము.

లవు—తనభర్త పరాభవించుటచేత వసుమతీజాత కినుకఁబూని తనతనయులనడవికనిపి
ఘోరకృత్యం బొనరించినదని మాయమ్మను నిందించెదరు. కావున శీఘ్రముగా మా
పినతండ్రులను సహోదరులనుగాఁ జేకొనఁ బ్రార్థించెదను.

వాల్మీ—వారి నిదివరకే పునర్జీవితులను జేసితిని. (చూచి) ఇదే వచ్చుచున్నారు.

లక్ష్మ శత్రు—(ప్రవేశించి) మునీంద్రులారా! వందనములు.

కుశ—పినతండ్రులారా! నమస్కారములు.

ఉ. దానునితప్పులన్నియును దంపముతోఁ బరియించుఁడేఁ మిచే
చేసితిమయ్య దాపమునఁ జేసెదమింకొకసారికన్నన్
భ్రాసునకీర్తులారఁ రవివంశపతాకదధి వంగురులార మా
దోసపుఁదీవగుంపులను దుంపుఁడు పూనిదయాలవిత్రిమున్.

లవు—పితృవ్యులారా! తప్పుమన్నింపుఁడు.

లక్ష్మ—తండ్రులారా! మీరా తప్పేమి యున్నది?

ఉ. అమ్మనగుర్తిద్దినట్లు జనకాత్మజపోలికలేప మోము తనం
దవ్వటినవ్వులన్ గనుట నామెమనోరథులంచు వాత్మలో
నచ్చియు నామె మిమ్ముఁగనెనా కనిన నిన్నువిద్యలెట్టుల
వ్వచ్చెనటంచు సంశయమునన్ బడిపోయితి మోసపోయితిన్.

శత్రు—చ. అనిమొన మిమ్మల న్గనిన నర్భకులే నను దోఁచినట్లు తోఁ
చనపుడె రామపుత్రులని భావమునన్ దలపోసి యంతలోఁ
గనులను మూసినట్లు ననుగాఢతమంబునుమాయ గప్ప హా
మ్మనియదలించి పైఁబడితి నర్హము కానివిధంబుఁ జేసితిన్.

శత్రు—మ. ధనువున్ బట్టుట కోలలన్ విడుచుటన్ ధైర్యంబుతో నుండుటన్
గని మాయగ్రజుతోడఁ బుత్రులని పల్కంబోయి యుక్తంబుగా
దని నాల్కన్ బిగబట్టితిన్ బిడునన్నైనన్ సరేయందుచే
ననసైతిన్ గనులారఁ గాంచియును గార్యంబున్ వృథాచేసితిన్.

లవు—ఉ. పాయలటంచుఁ గొంత పసిపాపలటంచును గొంత సత్కృప
న్నెద వహించకున్న జననీముఖవైఖరిఁ గాంచకున్న
మేమీ రణమందున్ గెలుతుమే గెలుపట్టులనుంచెనిందు మీ
సిరున మందటన్నిలిచి తేజిగనుంగొనఁజాలనేరుమే.

కుశ—చ. దురమును పేరునన్ శిశులనోర్చలయున్ గనువాంఛచేత ను
స్థిరజయలక్ష్మినిచ్చు దయచే దయచేసినయట్టిమీకు స
త్కరుణ ఋణంబుగాఁ గలదు గావున మాకొక లేనికష్టముల
బ్బిరమునఁ జూపనెంచెదము పోల శతాంశమునైనఁ గంటిమే.

లవు—ఒకవేళనున్నను.

చ. తనయులకెల్లవిద్యల నుదారమనంబున నేర్పనొజ్జ లేఁ
డని వగఁజెందు మాజనని నాగసి యుద్యత మేనుగల్గ నీ
కు నొకకొంత యున్న పసికుఱ్ఱలవిద్యల భారమంత నా
దని తనపైనఁ బెట్టుకొని యట్లొనరించిన తాతకే తగున్.

రాము—తాపసోత్తమా!

సీ. రామాయణంబును రచియించి నాపేరు గణనకెక్కించిన ఘనుఁడవీవ
కానలోనఁబడిన కాంతపైఁ గృపఁబూని యనాథఁ బ్రోచిన యన్నవీవ
బంటివంటి నను నెల్లశాస్త్రవిద్యలన్ నూర్మితోఁ గఱపినగురుఁడవీవ
మేదినిన్ బడినను శాత్రుత్రిపులకున్ బ్రాణముల్ వోసినబ్రహ్మవీవ

ఆ. వె. అవనద్ధికీఁయులాడు మహిమ్మ రక్షించి
కరుణఁదేర్చినట్టికలమ వీవ
నీకుఁ బ్రత్యుపకృతి నేఁజేయఁజాల న
మస్కృదంబునకృ మానివర్య.

వాల్మీ—అందఱికిఁ జేయఁదగినన్ని జేసి నన్ను గోరంతవానిఁ గొండంతగాఁ బొగడ నేల?

రాము—(పుత్రులను దగ్గరకుఁ దీసి) తనయులారా! భువనవిఖ్యాతతనయులారా!

సీ. తనయుండు కల్గినాఁడనువార్త వినిపించు నాఁడభీష్టంబును వడయుటెపుడో
ప్రాఁకులాడుచువచ్చి పైఁకెక్కి తలువాఁకు పుత్రునెత్తుకొని ముద్దాడుటెపుడో
పుడమిపైఁ బొరలాడు బుడుతనంకము మీఁద నిడుకొని ముద్దాడుటెపుడో
పులకండమించి వీనులపండువగు నూతు భాషణంబుల వినుభాగ్యమెపుడో

గీ. యనుచు లోననువ్విళ్ళూరు చనిశముండ
మీ జననిగర్భవతిగాఁగ మిన్నుముట్టఁ
బొంగ నట్టేటఁబుట్టి మునింగినట్లు
కొండొకకొంతవచ్చి నాకొంపదీసె.

లోకారాధనంబునకు జంకి నిండుజాలాలి నడుకానకంపితిని. దానిచే,

వనమునఁ బొందఁ జేత తనప్రాణము లేదనో లేకపుత్త్రిలన్
గనియెడు గన్నతో ననుఁగుఁగందువ ముద్దులఁ జూచు భాగ్యమీ
జననము నందు నోఁచనని చచ్చియుఁ బోవని యట్టులుండి కం
టి కోరిద్దటిక్ మతుల కెమ్మడి కిబ్బడి యింపు చేకురెన్.

లోకంబున మతులనికంతనే సంతోషంబు. వారు విద్యాసమర్థులై యుండు వంతులయినచోఁ దాత్రి యానందమింతయంతయని చెప్పఁదరముకాదు. ఈభాగ్య మేమి?

సీత—(ప్రవేశించి) మనోహరా! వందనంబులు. నేఁడుగదా సుదినము.

చ. అవస్థల కేదసంప నకటా యకటా యని పెద్దపెట్టుగా
నడలఁగ సీత పోనిడి గృహంబునకుం గొనిపోయి తండ్రికై
వడి రాజుల్గోను పుండిన ధనద్విరహంబున కోర్వలేక నే
నుడికఁదలంచియు న్నిజకుమారులవంకను మేనునిల్పితిన్.

రాము—నా నిక్కమణీ! వినుము.

సీ. ఆ కృపాంటిలో నడుగు పెట్టినవెంట నడవికిఁ గొనిపోయినట్టి జడుఁడఁ
దగ్గినదానిని దిగఁబట్టి యిచ్చెదనంచు నిశ్చాద్రిపోయిన నిర్దయుండ
వెలుగ మోటను నచట ధుగధుగ మనిషుండు నగ్గిలోఁబడుమనినట్టి ఖలుఁడ
నిండుఁజాలాలము లెన్నరైనఁబాసి గానకుం బంపిన కలుషమతిని

గీ. చెప్ప నాయంతపాపంబు లెన్నరయినఁ
గలవు లెక్కింతమన్న నొక్కటియు రండె
యన్నిటికి నేమి గాని రాయబల చెల్మి
యుండవలెఁ గాని యాదియున్న నన్నుకొంత.

సీత—నాథా! మీరు ధరించుచున్న సంతసముగ నుండుటకు వచ్చితిని.

వసి—రామా! మన మిప్పుడు సుముహూర్తంబున కుశలవులకుఁ బట్టాభి
షేకము చేయుదము.

రాము—చిత్తము. (అందరు నిష్క్రమించుచున్నారు.)

సంపూర్ణము.

END OF TITLE